PEDDAPOLLA MADHURI



# DETECTIVE MADHURI

## క్రైమ్ స్టోరీస్

# DETECTIVE MADHURI

MADHURI PEDDAPOLLA
MZC III Year
School of Emerging Writers
TSWRDC, Nizamabad.

| | | |
|---|---|---|
| Book Title | : | Detective Madhuri |
| Author | : | Madhuri Peddapolla |
| Editor | : | Dr. Sandhya Deepthi. K |
| Illustrations by | : | Mr. Babu Kairamkonda |
| First Published | : | 2021 |
| Printed by | : | RK Digitals, Nizamabad |

The 100 A.M. Project
School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 98495 47239



*Detective Madhuri* is a compilation of crime short stories presented with striking graphics. Madhuri weaves each story in the most gripping ways, portraying the scenes in Indian contexts which makes her readers behold a tapestry of human psychology, conditions and vulnerabilities within the frameworks of crime and criminality. Madhuri lives in Borgam, Nizamabad district. Her parents Suvarna and Raju Peddapolla play a significant role in nurturing the young author's dreams. Madhuri is currently pursuing MBZC final year at TSWRDC, Nizamabad.

*- About the Author*

CHIEF EDITOR:
Dr. Sandhya Deepthi. K

ILLUSTRATIONS BY:
Mr. Babu Kairamkonda

## Editor's Acknowledgement

Offering my sincere thanks to Mr. Gandla Ranjith Kumar, Omkar Concept Creators, Nizamabad for patiently engaging in type setting and designing process and Mr. Ch. Ravi Prasad, RK Digitals, Nizamabad for offering timely help in bringing out the printed version of the book. I thank Babu Kairamkonda Sir for enthusiastically working on wonderful line graphics for each story in the book. My deep gratitude to Dr. K. Tabassum, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank Dr. Pavani Ayinampudi, OSD, for extending her support towards the smooth execution of the reading and writing programmes. My sincere thanks to Dr. Praveen Mamidala, Joint Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects. I am much pleased to thank Sri D. Ronald Rose, Secretary, TSWREIS, as we look forward to create an extensive literary exchange among students. I specially thank Dr. RS Praveen Kumar Sir for initiating and approving the 100 A.M. project and establishing School of Emerging Writers at TSWRDC, Nizamabad; for being a driving force in shaping and building a generation of thinkers.

Dr. Sandhya Deepthi .K
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

# AUTHOR'S NOTE

The very first writer whom I met was my counselor, Ms. Aparna. We were part of 'Voice for Girls' camp. Every night she would close her door to write a crime novel. By looking at her, I developed an interest for crime writing. Eventually I got excited about knowing and studying crime incidents in real life. Dealing with crime was a way of engaging with darkness at the core of human world.

This book presents a wide range of hidden mystery. I am sure that this will satisfy my readers as a crime a fiction work. There is nothing better than an engaging crime fiction to keep you turn the pages and I believe that this book will set your heart racing. Here, I am presenting to you, "Detective Madhuri" the most exciting work with illustrations that all crime fiction fans must never miss.

Peddapolla Madhuri

# విషయ సూచిక


| క్రసం. | స్టోరీ పేరు | పేజి నెం. |
|---|---|---|
| 1) | చేతులకి చెమట పట్టింది | 1 |
| 2) | ఊరికి జ్వరం వచ్చింది | 7 |
| 3) | ఒక మర్డర్ మిస్టరీ | 13 |
| 4) | 'రెడ్ హ్యాండెడ్' | 19 |
| 5) | ఆరో నెంబర్ ఇల్లు | 25 |
| 6) | అత్తగారి గడియారం | 31 |
| 7) | పంచప్రాణాలు | 36 |
| 8) | ఒక దృశ్యం ఒక అయ్యర్ | 42 |
| 9) | ఫ్రెండ్ రిక్వెస్ట్ | 46 |
| 10) | ఐటి ఉద్యోగిని హత్య | 51 |
| 11) | కూతురు కిడ్నాప్ | 55 |
| 12) | డెత్ సీన్ | 60 |
| 13) | హెల్ప్ మీ ప్లీజ్ | 67 |
| 14) | మరణ చిత్రం | 71 |
| 15) | తాళం రహస్యం | 76 |

# చేతులకి చెమట పట్టింది

DETECTIVE
MADHURI



| | |
|---|---|
| ఇన్‌స్పెక్టర్ రాజు: | ఇదొక విచిత్రమైన కేసు, నీకు అప్పగిస్తున్నాను. (ఫైలు డిటెక్టివ్ శరత్‌కి అందిస్తూ.) |
| డిటెక్టివ్ రాములు: | ఇదేమిటి? వింత కేసు. (ఫైలు అందుకుని చదవటం ఆరంభించాడు). |
| ఇన్‌స్పెక్టర్ రాజు: | "సమస్య అదే మరి. భార్య, భర్త, మూడో వ్యక్తి ఆ వ్యక్తి హత్యకి గురయ్యాడు. భర్తే అతడిని చంపాడంటోంది భార్య. అసలు తనకేమీ తెలియదంటాడు భర్త. |
| డిటెక్టివ్ రాములు: | అసలు వారి పూర్తి వివరాలు చెప్పండి. |
| ఇన్‌స్పెక్టర్ రాజు: | వైభవ్ - మానస భార్య భర్తలు. మూడో వ్యక్తి పేరు సురేష్ మానస, సురేష్ కొలిగ్స్ వైభవ్ ఆఫీసు పని మీద మరో ఊరు వెళ్లాడనుకుని, మానస, సురేష్ ఓ హోటల్‌లో గడిపారు. ముందు సురేష్ హోటల్ నుంచి బయల్దేరాడు. |



ఇన్స్పెక్టర్ రాజు: కాసేపటికి మానస బయల్దేరి, బయటకు వచ్చేసరికి హోటల్ ప్రక్కన చీకటి సందులో ఇద్దరు కొట్టుకోవడం చూసిందట, వారిలో ఒకరు సురేష్, అక్కడికి వెళ్లాలనుకుంది. కానీ, అవతలి వ్యక్తి తన భర్తనే అని గుర్తు పట్టి ఇంటికి వెళ్లిపోయింది. (మానస పోలీస్ స్టేషన్‌కి మరునాడు ఉదయం వచ్చింది).

మానస: (తాను పోలీస్ స్టేషన్‌లో చూసింది అంతా చెప్పింది.) నాకు సురేష్‌తో పరిచయం ఉంది! అని తెలిసి తన భర్త సురేష్‌ని చంపి చాలా సేపటి తరువాత ఇంటికి వచ్చాడు. (ఫ్లైట్‌లో ఊరు వెళ్తున్నానని నోట్ రాసి,) నేను లేచేలోగా అతను వెళ్లిపోయాడు. నేను ఆఫీసుకొచ్చాక తెలిసింది సురేష్‌ని రాత్రి ఎవరో కొట్టి చంపారని. నాకు నా భర్త మీద అనుమానం ఉంది అని మీ స్టేషన్‌కి వచ్చాను.

ఇన్స్పెక్టర్ రాజు: మీ భర్తని మేము చూసుకుంటాము. బీ స్ట్రాంగ్ (విమానం దిగ్గానే వైభవ్‌ని పోలీసులు అరెస్టు చేశారు!)

వైభవ్: నాకు హోటల్ ప్రక్కన సంధులో సురేష్‌తో కొట్లాట జరిగిన మాట నిజమే! కానీ నా భార్యతో అతడికి సంబంధం ఉన్నట్టు నాకు తెలియదు! గొడవ జరిగిన ఐదు నిమిషాలకి అతను నన్ను వదలి పారిపోయాడు.



| | |
|---|---|
| ఇన్‌స్పెక్టర్: | నిజము ! చెప్పు ! (ఎన్ని విధాలుగా అడిగినా అదే సమాధానం.) |
| డిటెక్టివ్ రాములు: | మరి నువ్వు ఎందుకు మరునాడు ఊరు వదిలి వెళ్ళావు. |
| వైభవ్: | ఆ రోజు సాయంత్రం, నేను ఆఫీసు పని మీద రైల్వేస్టేషన్‌కు వెళ్ళాలి, కాని ఎవరో సురేష్, నిన్ను కలవాలి అంటు ఫోన్ చేశాడు. అందుకే నేను అతన్ని కలవడానికి వచ్చాను. కాని అతను నాతో ఏమీ మాట్లాడకుండా నన్ను కొట్టాడు. |
| డిటెక్టివ్ రాములు: | ఇలా కాదు మనము ఒకేసారి సురేష్ ఇంటికి వెళ్దాము ! |
| ఇన్‌స్పెక్టర్ రాజు: | ఓకే సార్ ! (ఇద్దరు కలిసి సురేష్ ఇంటికి వెళ్ళారు !) |
| సురేష్ భార్య(దీపిక): | చెప్పండి సార్ |
| డిటెక్టివ్ రాములు: | మీ భర్తకు ఎవరైనా శత్రువులు ఉన్నారా? లేదు మా వారు మంచి వారు ! |



| | |
|---|---|
| సురేష్ భార్య(దీపిక): | (అంటూ ఏడుస్తూ తన హ్యాండ్ కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకొని మౌనంగా ఉంది!) |
| డిటెక్టివ్ రాములు: | వైభవ్‌ని పిలిపించండి. నీవు ఆఫీసు పని అని చెప్తు వారానికి ఒకసారి! ఎటువెళ్ళావో చెప్పు. |
| వైభవ్: | నేను పెళ్ళికి ముందు ఒక అమ్మాయిని ప్రేమించాను. కానీ ఆ అమ్మాయికి పెళ్ళయింది. తన భర్త ఇక్కడ హైదరాబాద్‌లో జాబ్ చేస్తుంటాడు, నేను ప్రేమించిన అమ్మాయి మాత్రం విజయనగరంలో ఉంటుంది. ఆమెను కలవడానికి వెళ్తాను. |
| ఇన్‌స్పెక్టర్ రాజు: | ఆమె పేరు? |
| వైభవ్: | దీపిక (వణుకుతూ చెప్పాడు.) |



| | |
|---|---|
| ఇన్స్పెక్టర్ రాజు: | దీపికా ఆమె సురేష్ భార్య! |
| డిటెక్టివ్ రాములు: | వైభవ్ నీ ప్రియురాలి భర్తనే సురేష్! ఇప్పుడయినా నిజం చెప్పు? సురేష్‌ని నువ్వే చంపావు. |
| వైభవ్: | సురేష్‌కి నిజం తెలిసి నన్ను కలవాలి అన్నాడు! కలిసా, గొడవ జరిగింది. కానీ! నేను సురేష్‌ను చంపలేదు (ఎన్ని విధాలుగా అడిగినా అదే సమాధానం). |
| డిటెక్టివ్ రాములు: | దీపికను పిలిపించండి! (దీపిక రావడం!) |
| సురేష్ భార్య(దీపిక): | నా భర్తను చంపినవారు తెలిసారా? |
| డిటెక్టివ్ రాములు: | హా ! |
| సురేష్ భార్య(దీపిక): | ఎవరు? |
| డిటెక్టివ్ రాములు: | దీపికా! యువర్ అండర్ అరెస్ట్ |



సురేష్ భార్య(దీపిక): నా భర్తకు నిజం తెలిసింది, అని నేను వైభవ్‌ను కలిసేందుకు వీలు ఉండదు అని చంపాను.

ఇన్స్పెక్టర్ రాజు: మీకు దీపిక, అని ఎలా తెలిసింది?

డిటెక్టివ్ రాములు: మనము దీపిక, వాళ్ళ ఇంటికి వెళ్లినప్పుడు, తన హ్యాండ్ కర్చీఫ్ పైన ఫింగర్ ప్రింట్స్ మ్యాచ్ అయ్యాయి ఆమె, ఆరోజు మనం వెళ్ళినప్పుడు, భయంకి తన చేతులకి చెమట పట్టింది అది చూసి నేను అనుమానంతో కర్చీఫ్ తీసుకున్నాను.

ఇన్స్పెక్టర్ రాజు: పాపం దీపిక! జీవితంలో తన ప్రియున్ని కలవదు!.......

# ఊరికి జ్వరం వచ్చింది



కొత్తగా భాస్కర్ అనే వ్యక్తి సబ్ఇన్స్పెక్టర్‌గా 'చెరుకువాడ' అనే ఊళ్లో జాయిన్ అయ్యాడు. అతను ఫ్యామిలీని సిటీలో ఉంచి తాను స్టేషన్ పక్కన చిన్న గదిలో అద్దెకు ఉండేవాడు. ఆ ఊరిలో అడుగుపెట్టగానే భాస్కర్‌కి కనబడిన విచిత్రం ఏంటంటే.... ఎవ్వరూ రాత్రి ఏడు దాటితే బయటకు రావడం లేదు. ఆ ఊరి పొలిమేరలో ఉన్న గ్రామ దేవతకు ఆకలెక్కువై రాత్రిళ్ళు గ్రామం అంతా తిరుగుతోందని, ఏది కనబడితే అది తినేస్తోందని, మనుషులు, ఎవరైనా బయట కనబడితే రక్తం కక్కుకొని చచ్చిపోతారని భయంకరమైన పుకారు ఊరంతా గుప్పుమంటోంది. చంటాళ్ళకి బువ్వపెట్టడం సులువైంది తల్లులకి, చదువుకునే కుర్రాళ్ళు నమ్మకపోయినా పెద్దాళ్ళ మాటకు విలువ ఇచ్చి ఇంట్లో ఉండిపోయారు. కొంతమందికి బయట గజ్జెల చప్పుడు వినబడిందని చెప్పుకున్నారు. మరొకరికి ఏదో నిలువెత్తు బయటకు వచ్చినందుకు గుండె ఆగి చనిపోయారు అని రకరకాల పుకార్లు ఊరంతా ప్రచారం చేశారు.



'ఏంటయ్యా! ఇంత చీకటి పడకుండానే తలుపులు బిగించుకొని పడుకున్నారు?' అని భాస్కర్ అడిగాడు. అప్పుడు 'అమ్మోరు ఊర్లో తిరిగి జనాన్ని పీక్కతింటుందని చెప్పుకుంటున్నారండి' అని కానిస్టేబుల్ సమాధానం.

హ్హా! హ్హా! జనం ఎంత పిచ్చోళ్లయ్యా! ఇది అంతా ట్రాష్ అని భాస్కర్ గట్టిగా నవ్వాడు.

మరునాడు భాస్కర్ అమ్మవారి గుడి ముందు జనాన్ని చూసి వెళ్లగా అతనికి ఎముకలు కనిపించాయి. అప్పుడు ప్రజలందరు 'ఆ తల్లిని అనుమానించకండి సార్! చాలా పవర్ ఫుల్ ఆమ్మోరండి' అని వణుకుతూ చెప్పారు. మళ్లీ పొద్దున్నే భాస్కర్ ఉంటున్న తలుపును దబ దబ బాదుతున్నారు. భాస్కర్ తలుపు తీశాడు. చెమటతో ఒళ్లంతా తడిసిపోయి, నరసింహులు గుమ్మం ముందు నిలబడి ఉన్నాడు. 'ఏమైంది'? అని భాస్కర్ ఎస్.ఐ అడగగా కానిస్టేబుల్ సాంబయ్య (21) అనే యువకుని అమ్మవారు చంపేసిందండీ అని ఆయాస పడుతూ చెప్పాడు.



ఎస్.ఐ భాస్కర్ వెళ్ళి చూసే సరికి సాంబయ్య శవం భయంకరంగా ఉంది. గుడ్లు బయటకి వచ్చేసి నోట్లోంచి కారిన రక్తం చారికలు చొక్కామీద ఎండిపోయి ఉన్నాయి. సాంబయ్య తల్లి బోరుమని ఏడుస్తోంది. ఎస్.ఐ బాస్కర్‌కు జాలి వేసింది. పంచాయతీ స్టాఫ్ మరియు ఊరి సర్పంచ్ పల్లయ్య నాయుడు అక్కడ నిలబడి ఉన్నారు.

గ్రామ ప్రజలంత 'తల్లి మా ఊరి మీద ఎంత కోపంగా ఉందో అని గుణుక్కుంటున్నారు. ఎస్.ఐ భాస్కర్ గుడి దగ్గరకు నడుచుకుంటూ వెళ్ళాడు. గర్భగుడి తలుపులు తెరిచి ఉన్నాయి. అందరినీ కాపాడే తల్లివి నువ్వు. ఇలా మనుషుల్ని చంపుతావా! నేను నమ్మను అని ఎస్.ఐ భాస్కర్ అన్నాడు. పూజారి పేరు వీరభద్రం, అమ్మవారి పాదాల దగ్గర పూజ చేస్తున్నాడు. అతను నల్లగా నుదుటికి అడ్డంగా విభూది, నిలువుగా కుంకమ బొట్టు, కళ్ళకి కాటుక రాసుకొని, నడుముకు ఎర్రపంచెను బెల్ట్‌తో కట్టాడు.



బానపొట్ట, కాళ్ళకు పారాణి పెట్టుకున్నాడు. అతను ఎస్.ఐ భాస్కర్ దగ్గరకు వచ్చి దేవత పట్ల అపచారం జరిగింది. ఆ తల్లి ఆకలితో ఉందండి. జాతర జరపాలండి! అప్పుడైనా అమ్మ శాంతిస్తుందేమోనండి! అని ప్రశాంతంగా మాట్లాడాడు.

సరే! గొడవలు లేకుండా జరిపించండని పర్మిషన్ ఇచ్చాడు ఎస్.ఐ భాస్కర్ పూజారి దగ్గరుండి అన్నీ జరిపిస్తున్నాడు. డప్పు శబ్దాలకు లయబద్ధంగా నాట్యం చేస్తున్నాడు పూజారి. అమ్మవారిలా చీర అమ్మోరు పూనినట్లు వీరంగం చేస్తున్నాడు. అతన్ని చూసి ఎస్.ఐ భాస్కర్ కూడా తెలియకుండా దండం పెట్టుకున్నాడు. "అమ్మ గజ్జెల చప్పుడు వినిపిస్తోంది రాత్రిళ్లు" అనే మాట స్ఫురణకి వచ్చింది. పూజారి కాళ్ళ వైపు చూశాడు ఎస్.ఐ భాస్కర్. అతని గజ్జెల దండలో రెండు మువ్వలు లేకుండా ఖాళీగా కనబడింది.



వెంటనే సాంబయ్య చనిపోయిన స్థలానికి వెళ్ళాడు ఎస్.ఐ భాస్కర్. ఎస్.ఐ భాస్కర్ అనుకున్నట్లు ఆ స్థలంలో మువ్వలు దొరికాయి. వెంటనే పూజారిని నాలుగు పీకి నిజం రాబట్టాడు ఎస్.ఐ భాస్కర్. "పూజారి నేను చంపలేదు... సాయం చేశాడు". " మరి ఎవరు చంపారు"? చంపినవాడు పల్లయ్య నాయుడు (సర్పంచ్) "ఆ.. ! ఇదేంట్విస్టు"? నిజం చెప్పు? నిజం సార్.......



“నాయుడి కూతురు, సాంబయ్య ఒకే కాలేజీలో చదువుకునేవారు, వారు ఒకరిని ఒకరు ప్రేమించుకున్నారు అతను తక్కువ కులం అని! డైరెక్టుగా గొడవ చేస్తే తన కూతురు ఏ అఘాయిత్యం చేసుకుంటుందోనని అని భయపడి, ఇలా ఒక నెల ముందు నుంచి, పూజారి అమ్మవారిలా అర్థరాత్రిళ్లు నడుస్తూ గ్రామ ప్రజలను నమ్మించారు.ఒక రోజు ప్లాన్ చేసి సాంబయ్య పీక నొక్కి, గుండెల మీద కాలు వేసి తొక్కి చంపాడు”. అతనికి సాయం చేసే హడావుడిలో కాళ్లకి ఉన్న గజ్జెలు పోయినవి. ఇద్దరూ నేరం ఒప్పకున్నారు. ‘ఊరికి భయం అనే జ్వరం తగ్గింది’ అని నవ్వాడు ఎస్.ఐ భాస్కర్.



ఎదురింట్లోకి కొత్తగా ఎవరో వచ్చారని, వారితో పరిచయం చేసుకోవాలని వెళ్ళింది ప్రీతి, తన భర్త సలీం ఆఫీసుకు వెళ్ళిపోయాక. తలుపు తెరిచిన వ్యక్తిని చూసి ఉలిక్కిపడింది. అతను ప్రీతి భర్త సలీం లాగానే ఉన్నాడు. ఆయనను చూసి తెల్లబోయింది ప్రీతి .

తను ఆ వ్యక్తితో ఇలా అంది మీరు నా భర్త సలీం లాగా ఉన్నారు అని. అతను నవ్వుతూ “నా పేరు గణేష్, బ్యాచ్‌లర్, కాల్ సెంటర్లో పని చేస్తుంటాను అని చెప్పాడు.

ప్రీతి ఇంటికి తిరిగి వచ్చింది కాని మనసంతా ఆలోచనలే... మనిషిని పోలిన మనుషులు ప్రపంచంలో ఏడుగురు ఉంటారని అనుకున్న కానీ అంతగా అచ్చు గుద్దినట్లుంటారని ఊహించలేదు. ముస్లిమ్ అయిన సలీంకి, జంధ్యం వేసుకున్న గణేష్‌కీ పోలికలు ఎలా వచ్చాయా అని అబ్బురపడింది ప్రీతి.



ప్రీతి సలిమ్‌ను ప్రేమించింది, మతాలు వేరు కావడంతో పెద్దలతో గొడవపడి రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ప్రీతి అచ్చం సలీం లాగా ఉండే గణేష్ అనే వ్యక్తి ఉన్నాడు. అని చెప్పడంతో అతనిని చూడాలనిపించింది. కాని గణేష్‌ది నైట్‌డ్యూటీ కావడంతో సాయంత్రం ఐదు గంటలకు ఇల్లు విడిస్తే ఉదయం పది గంటలకు వచ్చేవాడు.

గణేష్ పగలంతా ఇంటి వద్దనే ఉంటాడు, అతనికి ప్రీతితో పరిచయం పెరిగింది. 'భాభీ' అని పిలుస్తాడు.



ఏ అవసరం వచ్చినా ఆమె ఇంటికే వెళ్తాడు. అతనికి 'పాన్ పరాక్' తినే అలవాటు ఉంది అన్నాడు.

సలీంది ఎడమ చేయి వాటమైతే, గణేష్‌ది కుడిచేయి వాటం. గణేష్ పక్కింట్లో ఉంటున్న టీనేజ్ పాప గజలక్ష్మికి అతని పట్ల ఆకర్షణ కలిగింది. ఇంటర్మీడియట్ చదువుతోంది, తెలియని పాఠాలు చెప్పించుకునే వంకతో తరచు గణేష్ దగ్గరకు వెళ్తుంది.

ఆ రోజు సాయంత్రం బ్రీఫ్ కేసుతో ఆటో దిగిన సలీం ఇంటి ముందు జనాన్ని చూసి కంగారుగా లోపలికి వెళ్ళాడు. ప్రీతి చనిపోయింది. కాదు ఎవరో చంపేశారు! కడుపులో కత్తి దిగబడి ఉంది. బెడ్ షీట్ రక్తసిక్తమైంది. సలీం భోరున ఏడుస్తూ శవం మీద వాలిపోయాడు..... క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శివ అక్కడికి వచ్చాడు. ఆ దంపతుల అన్యోన్యత గురించి ఎరిగిన వారందరికీ దుఃఖం ఆగడం లేదు.



ఇన్‌స్పెక్టర్ గదిలోకి వెళ్ళాడు, శవం కడుపులోంచి కత్తిని బైటకు తీసాడు. బెడ్ కింద 'పాన్ పరాక్' ఖాళీ పొట్లం కనిపిస్తే దాన్ని తీసుకొని జేబులో వేసుకున్నాడు.

ఇన్‌స్పెక్టర్ గజలక్ష్మి దగ్గరకు వెళ్ళి 'ప్రీతిని ఎందుకు చంపావ్? అని దబాయించాడు. 'నేను ఏ పాపమూ ఎరుగను' అని ఏడుస్తూ ఉంది గజలక్ష్మి.

సలీం స్నేహితుల సాయంతో భార్య కర్మకాండ జరిపించాడు. సలీం పోలికలతో ఉండే గణేష్ గురించి ఆలోచించాడు ఇన్‌స్పెక్టర్. అతను తరచు ప్రీతి ఇంటికి వస్తుండేవాడని తెలుసుకున్నాడు... అతను సలీంను అడిగితే తాను ఎప్పుడూ చూడలేను అని చెప్పాడు.

గణేష్ ఇంటికి తాళం ఉంది. గజలక్ష్మితో చనువుగా ఉండేదని తెలుసుకొని ఆమెను కలుసుకున్నాడు ఇన్‌స్పెక్టర్. ప్రీతి హత్య జరిగిన రోజు గణేష్ వారి ఇంటి నుంచి రావడం చూసింది తాను. కొంత సేపటికి అతను డ్రెస్ మార్చుకుని బ్యాగ్‌తో వెళ్ళిపోవడం చూసింది.



గణేష్ గురించి ఆ పిల్ల చెప్పిన విషయాలు అనుమానానికి దారితీశాయి... అతనికి పాన్ తినే అలవాటుంది. అతని ఎడమ మోకాలి వెనుక భాగం నల్లటి పుట్టుమచ్చ ఉంది, అని ఆమె చెప్పి వెళ్లిపోయింది. సలీం దంపతులకు పాన్ తినే అలవాటు లేదు. గణేష్ హత్య చేశాక టెన్షన్ రిలీజ్ కోసం తిని అక్కడే పొట్లం పడేసుంటాడు. కాని గణేష్ ఆచూకీ ఇంకా దొరకలేదు.

ఇన్‌స్పెక్టర్ సలీం ఇంట్లోకి వెళ్లాడు, ఇన్‌స్పెక్టర్ సలీం మీద ముందుకు తూలి పడ్డాడు, ఆ ప్రాసెస్‌లో లుంగీ ఊడిపోయింది. ఇన్‌స్పెక్టర్ చూపులు క్షణంలో  కాళ్లపై పడింది. సలీం 'ఏం సార్ గణేష్ దొరికాడా అని అడిగాడు'? "ఎస్" అన్నాడు కూర్చుంటూ, "ఎక్కడా"? అని అడిగాడు సలీం, 'ఇక్కడే'! అంటు "యు ఆర్ అండర్ అరెస్ట్", మిస్టర్ సలీం గణేష్! అన్నాడు ఇన్‌స్పెక్టర్!

"నాన్సెన్స్! ప్రేమించి పెళ్లాడిన భార్యను నేను చంపుకోవడమేమిటి"? నీవు చేసినా మూడు పొరపాట్లు ఏమిటో తెలుసా? అన్నాడు ఇన్‌స్పెక్టర్.



1) నువ్వు విశాఖపట్టణం నుంచి సాయంత్రం ఈస్ట్ కోస్ట్‌లో వచ్చానన్నావు కాని, ట్రెయిన్ ఆ రోజు రెండు గంటలు ఆలస్యంగా వచ్చింది.

2) కత్తి పొడిచినవారు ఎడమ చేతి వాటం ఉన్నవారు, నీకు ఎడమ చేతి వాటం ఉంది. రెండు వేలిముద్రలు మ్యాచ్ అయినాయి.

3) ఎడమ మోకాళి పుట్టుమచ్చ. ఆ నకిలీ మనిషి నువ్వేననీ ఋజువు అయింది అని

ఇన్‌స్పెక్టర్ అన్నాడు. సలీం నిజం ఒప్పుకున్నాడు.

ఇన్‌స్పెక్టర్: నిజం చెప్పు ఎందుకు చంపావు.

సలీం: నా భార్య నేను ఒకే కాలేజీలో చదివాము, తన ఆస్థి చూసి, ఎలాగైనా నా సొంతం చేసుకోవాలని, ఆశతో, తనని పెళ్ళిచేసుకొని, ఆస్థి నా పేరు మీదకి మార్చుకొన్నాను. అనుకున్న విధంగా చంపేసాను - ముగింపు.




ఉదయం పదిగంటలకు కమిషనరేట్‌లో డీజీపి రాములు ఫోన్ మోగింది. హలో అనకుండానే పాతబస్తీ ఎస్ఐ హత్య జరిగింది. అని హడావుడిగా చెప్పాడు.

**హత్య వివరాలు:**

ఉదయం 8:00 గంటలకు నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే ఓ మహిళను కత్తులతో పొడిచి హత్య చేశారు. పాతబస్తీ అంటే వారికి శత్రువులుండే అవకాశం ఉండదు. ఉన్నా.. ఇలా రోడ్డుపై చంపే పని లేదు.

మరు నిమిషమే ముఖ్యమంత్రి గారి దగ్గర నుంచి ఫోన్.. రోడ్డుపైన హత్య చేస్తుంటే ఏం చేస్తున్నట్టు? అసలు మన నగరంలో పోలీసులున్నారా? “రేపు సాయంత్రంలోగా హంతకుడ్ని పట్టుకోవాలి” అంటూ ఆర్డర్. వెంటనే డీజీపి రాములు సంఘటనా స్థలానికి వెళ్లారు.



**హత్య జరిగిన రోజు ఉదయం 7:30:**

ఆ రోజు పాతబస్తీ యథావిధిగా తెల్లవారింది. ఓ మహిళ తన కూరగాయల వ్యాపారి తన దుకాణానికి బయలుదేరింది. ఇంతలో బలీయంగా ఉన్న వ్యక్తి చొక్కాలోనుంచి చాకు తీసి తన వెనుక నుంచి మహిళ పొట్టలో నాలుగైదు పోట్లు పొడిచి, బండి మీద ఇంతలో వచ్చిన కుర్రాళ్ళు బండి ఎక్కి పారిపోయాడు. డీజీపి ఇది అంతా అక్కడ ఆ దృశ్యాన్ని చూస్తూ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు.

డీజీపి రాములు 11:30 గంటలకు పాత బస్తీలో ఆ మహిళ ఉంటున్న ఇంటికి చేరుకుంది వారి టీమ్.



**11:30 గంటలకు:**

చనిపోయిన మహిళది మధ్యతరగతి కుటుంబం ఆమెకి ఒక కొడుకు ఉన్నాడు. తన భర్త, కొడుకు అందరూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆ మహిళకు ఎవరైనా శత్రువులు న్నారేమోనని ఆరా తీస్తే... అలాంటి వారెవరూ లేరని తెలిసింది. దుకాణం, కస్టమర్లతో కలుపుగోలుగా ఉండేది అని చెప్పారు. ఇంటి దగ్గర పరిస్థితి చూస్తే చీమకు కూడా హాని తలపెట్టని నా తల్లిని చంపే అవసరం ఎవరికుంటుంది సార్... అంటు తన కొడుకు రోదించాడు. డీజీపి ఒక టీమ్‌ను దుకాణం చుట్టుపక్కల మరో టీమ్‌ను మహిళ ఇంటి దగ్గర ఉంచాడు. ఇంతలో మహిళ ఇంటి దగ్గర ఉన్న టీమ్ నుంచి కాల్ వచ్చింది. 'ఎలాంటి క్లూ దొరకడం లేదు సార్... వచ్చేయమంటారా, అనిమీరు ఇల్లంతా వెదకండి అని డీజీపి రాములు ఎస్.ఐకి చెప్పాడు.




### 12:00 గంటలకు :

అరగంట తర్వాత ఫోన్ మోగింది డీజీపి "సార్ గోడపైన క్యాలెండర్‌లో ముందు మూడు నెలలో మరియు ఈ రోజు తేదీ రౌండప్ చేసి ఉంది". అని ఎస్.ఐ చెప్పాడు. డీజీపి వెంటనే మరో టీమ్‌కి ఆ బండి నంబర్ ఇచ్చి ఆర్టీఎ ఆఫీస్‌కి పంపించాడు.

### 1:00 గంటలకు :

ఆ బండికలవాడి అడ్రసు పట్టుకున్నారు.. ఆ మహిళ ఉంటున్న ప్రాంతంలోనే కొద్ది దూరంలో అతని అడ్రసు.



పోలీసులు సివిల్‌డ్రెస్‌లో హంతకుడి స్నేహితుల్ని వెంటబెట్టుకొని వెళ్ళారు. తలుపు తట్టారు. ఎవరూ పలకలేదు. ఒక్కసారిగా లోపలికి వెళ్ళి చూస్తే హంతకుడు బాత్‌రూమ్‌లో చేతులు కాళ్ళు కడుక్కుంటున్నాడు. “రెడ్‌హ్యాండెడ్” గా పట్టుకొన్నాడు డీజీపి రాములు.

వెంటనే అతని చేతికున్న బ్లడ్ శాంపిల్స్‌ని తీసుకున్నారు. మహిళ రక్తంతో మ్యాచ్ అయ్యింది.. అప్పడు హత్య వెనుక ఎవరున్నారని అడిగాడు తనకు, చనిపోయిన మహిళకు ఎలాంటి శత్రువర్గం లేదు అని హంతకుడు అన్నాడు.

ఎందుకు చంపినట్టు?



పోలీసుల పద్ధతిలో ఇంటరాగేషన్ చేశాక హంతకుడు నిజం చెప్పాడు. "హంతకుడు, మహిళ యొక్క కొడుకు స్నేహితుడు" అని, హంతకుడు మహిళ కొడుకు సరదాగా గడిపేవారు అని చెప్పాడు. మహిళ కొడుకు.... బైక్ కావాలని నాలుగేళ్ళుగా బతిమిలాడుతున్నాడని డబ్బులు ఇవ్వమంటే నరకం చూపించేది అని, అందుకే వాడు వాడి తల్లిని చంపామని, వాడికి ఇష్టమైన బండిని కిరాయికి పదివేలకు డీల్ కుదుర్చి హత్య చేశామని హంతకుడు చెప్పాడు.

ఇంట్లో తన తల్లి శవం పక్కన కూర్చుని ఏడుస్తున్న కొడుకును తీసుకొచ్చి ఇదంతా నిజము అని అనగానే హత్య చేసిన వాడికి, చేయించినవాడికి ఇద్దరికీ జీవితఖైది శిక్ష పడింది.

# ఆరో నెంబర్ ఇల్లు




ఆమె విధి వంచితురాలు ఓ ఫ్యాక్టరీలోకి వెళ్ళింది. ఏదైనా కూలీ పని ఇప్పించమని అక్కడున్న సూపర్వైజర్‌ను అడగబోయింది. అంతలోనే అతడిని పోల్చుకుంది. ఒకరినొకరు గుర్తుపట్టారు. వారు ఒకే దగ్గర చదువుకున్నారు. ఆమె కష్టాలు విని అతడు కరిగిపోయాడు. ఆమెకు ఉద్యోగం ఇప్పించాడు, ఇల్లు ఇప్పించాడు. తర్వాత ఇంకా ఏం చేశాడు.




ప్రసాద్: సార్ అవతలి వీధిలో హత్య జరిగింది. దేవిని చంపేశారు! (అంటూ పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లాడు)

ఇన్‌స్పెక్టర్: "హత్య"? ఎవరు చంపారు? అసలు నువ్వెవరు?

ప్రసాద్: నా పేరు ప్రసాద్, నేను ఆ విధిలోని ఇళ్లకు పాలు పోస్తుంటాను. దేవి గారి ఇంటికి కూడా...

ఇంటి ముందు నిలబడి బెల్ కొట్టాను, ఎంతకీ బయటికి రాలేదు. తలుపు కొడదామని చెయ్యి వెయ్యగానే తలుపులు తెరుచుకున్నాయి. నాలుగడుగులు లోపలికేసి గదిలోకి తొంగిచూశాను. మంచం మీద దేవి శవం! అంతే మీ దగ్గరికి పరుగెత్తుకొచ్చాను. (వెంటనే ఇన్‌స్పెక్టర్ కానిస్టేబుల్స్‌తో వెంటనే బయలుదేరాడు, ఆ వీధిలో ఆరో నెంబర్ ఇంటి ముందు పోలీసు జీపు ఆగింది, వాళ్ళు లోపలికి వెళ్ళారు).



ఇన్‌స్పెక్టర్: ఆ యువతికి పాతికేళ్ళలోపు ఉంటాయి. కానిస్టేబుల్ వెళ్ళి (శవంని చూస్తూ షాక్‌కి గురై....) చూడండి!

కానిస్టేబుల్: సార్! యువతి శవం మంచం మీద నగ్నంగా పడి ఉంది ఆమె చాతీ పొట్ట భాగమంతా రక్తం. ముఖం భయంకరంగా కనిపిస్తోంది. బుగ్గలపై, చాతీ పైన గోళ్ళ రక్కినట్టు కనిపిస్తోంది. కనుగుడ్లు బయటికి పొడుచుకొచ్చాయి.
పదునైన ఆయుధంతో పొట్టలో పొడిచి ఉంటారు. సార్!

ఇన్‌స్పెక్టర్: కానిస్టేబుల్ వేలిముద్రల నిపుణుల్ని లోపలికి రమ్మని పిలువు

కానిస్టేబుల్: వారిని లోపలికి రమ్మన్నారు.

ఇన్‌స్పెక్టర్: ఆమె గురించి పరిచయం ఉన్న వారిని అడిగి తెలుసుకో (కానిస్టేబుల్ చుట్టుపక్కన ఉన్న వారిని అడిగి తెలుసుకున్నాడు).

కానిస్టేబుల్: సార్! ఆమె అతిసాదారణ యువతి, అందం, వయసు రెండే కారణాలు అనిపిస్తుంది. అందుకే అత్యాచారం చేసి, చంపేసి ఉంటారు సార్! ఆమె ఫ్యాక్టరీలో రోజు కూలి సార్, ఆమె అసలు ఊరు ఎవరూ సరిగ్గా చెప్తలేరు సార్!

ఇన్‌స్పెక్టర్: కచ్చితంగా ఈ హత్య అపరిచితులు చెయ్యలేదు! (రక రకాలుగా ఆలోచిస్తున్నాడు ఇన్‌స్పెక్టర్.....)



అదే రోజు సాయంత్రం ఓ వ్యక్తి పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడు అతని పేరు మహేష్ అని చెప్పాడు.

మహేష్: "నా పేరు మహేష్, దేవి మా వదిన, మా అన్న భార్య అతను చనిపోయాడన్న దుఃఖంతో మా వదిన ఇల్లు వదిలి వెళ్ళిపోయింది వారికి ఆస్తి చాలా ఉంది. ఆ ఆస్తి ఆమెకే చెందుతుంది. నాకో విషయం తెలిసింది, ఆమెతో కలిసి చదువుకున్న రాజేంద్ర ఫ్యాక్టరీలో మా వదిన పని చేస్తుంది. మా వదినను వాడే రేప్ చేసి కత్తితో చంపి ఉంటాడని ఆందోళనగా ఉంది అని దుఃఖించాడు.

ఇన్స్పెక్టర్: మీరు వెళ్ళండి! మేము మళ్ళీ పిలుస్తాము. (మహేష్ వెళ్ళిపోయాడు)

ఇన్స్పెక్టర్: కానిస్టేబుల్!! కత్తితో పొడిచి హంతకుడు చంపినట్లు ఇతనికెలా తెలుసు? ప్రకటనలో ఎక్కడా కత్తి గురించి రాయలేదే! అయితే మనకు హంతకుడు దొరికినట్లే వెంటనే రాజేంద్రను తీసుకురండి ('కానిస్టేబుల్స్ రాజేంద్రను తీసుకురండి'!)




రాజేంద్ర: సార్! తను నా స్నేహితురాలు, తనకి తన వారి నుండి ప్రాణగండం ఉంది అని  చెప్పింది సార్!

ఇన్‌స్పెక్టర్: కానిస్టేబుల్స్ మహేష్‌ని తీసుకొొచ్చి నిజం కక్కించండి.

మహేష్: సార్ మా వదినను నేను చంపలేదు!

ఇన్‌స్పెక్టర్: ఈ హత్య నువ్వు చేశావని, నీవు నీ నోటితో చెప్పినట్లు మేము హత్య గురించి  ప్రకటనలో వేయకుండా! నీవు కచ్చితంగా ఎలా చంపారో చెప్పావు. (మహేష్ నిజం ఒప్పుకున్నాడు!) దేవి హత్య ఎందుకు  జరిగిందంటే...



జగత్‌పూరులో ఉన్న రమేష్‌తో ఇరవై ఏళ్ళ కింద దేవికి పెళ్ళయింది. కాని విధి, రమేష్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దేవి కలలు కుప్పకూలిపోయాయి. రమేష్ తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోవడంతో రమేష్ తండ్రి ఇచ్చిన పొలాలు చూసుకుంటూ, తన తమ్ముడిని, చదివించాలను కున్నాడు, కానీ మహేష్‌కు చదువు అబ్బలేదు. అన్న మరణించడంతో వదిన సౌందర్యం చూసి, ఆస్తి చూసి ఆమె తన సొంతమైతే ఆస్తి పంచక్కర్లే దనుకున్నాడు. ఆమెతో చనువుగా ఉండటం, మొదలెట్టాడు. అతనిలో మార్పును దేవి కనిపెట్టింది. మహేష్ దేవిని పెళ్ళి చేసుకొమ్మని వేదించేవాడు. పుట్టింటికి వెళ్ళడం ఇష్టం లేక “సాహెబ్ గంజ్” కు చేరుకుంది. ఫ్యాక్టరీలో పని అడిగేందుకు వెళ్ళింది. అక్కడ రాజేంద్ర చూసి చిన్నప్పుడు తనతో కలిసి స్కూల్లో చదివినవాడే అని, జరిగింది మొత్తం రాజేంద్రకు చెప్పింది.

మహేష్ దేవిని వెతుక్కుంటూ రాజేంద్ర వద్దకు వచ్చాడు. జరిగింది తెలియడంతో మహేష్‌ను బెదిరించి ఊరికి పంపాడు. కాని మహేష్ తిరిగి వెళ్ళలేదు. సాయంత్రం పనిపూర్తి చేసుకొని దేవి ఇంటివైపు వెళ్ళింది. ఆమె వెనకాలే ఇంట్లోకి చొరబడ్డాడు మహేష్. మహేష్‌ను చూసి భయపడిపోయింది దేవి. దేవి గొంతునొక్కి చంపేశాడు. చావలేదన్న అనుమానంతో కత్తితో పొడిచాడు. మహేష్ చెప్పింది రికార్డు చేసి కేసు నమోదు చేసి మహేష్‌ను కోర్టులో హాజరు పరిచాడు ఇన్‌స్పెక్టర్.

# అత్తగారి గడియారం



రాత్రి పది గంటలు ఆర్తనాదాలు చేస్తూ ఇంట్లోంచి పరుగెత్తు కొచ్చింది కరోలిన్. ఏమిటి ఏమైందని పక్కింటతను కంగారుగా వచ్చాడు. కట్లు విప్పుకుంటూ ఆవరణలో ఆటువైపు చూపించింది కరోలిన్ అత్తగారు మిర్నా కింద పడిపోయి వుంది గబగబా దగ్గరికి వెళ్ళాడు. ఆమె కూడా కట్టేసి వుంది. కదిపి చూస్తే కదలిక లేదు.

కరోలిన్: ఎటాక్ చేసి చంపేశారు! అని అరవసాగింది. పోలీసులకి కాల్ చేశాడు.



పోలీసులు: 'ఓహ్ గాడ్! అని షాకయ్యారు. రక్తసిక్తంగా ఉన్న ఆవిడ శవాన్ని చూసి ఆస్ట్రేలియాలోని ఆడొలేడ్ పట్టణం, వేలేవ్యూ ఏరియాలో ఈ సంఘటన ఎవరికీ నమ్మశక్యం కాలేదు.

కరోలిన్: పోలీసులకి చెప్పినట్టు రాత్రి ఈ ప్రాంతంలో దాడి ఏదీ జరగలేదు. ఒక గుంపు వచ్చి ఇరవై నిమిషాల పాటు దాడి జరుపుతూఉంటే, చుట్టు పక్కల తెలియకుండా ఉంటుంది?

కరోలిన్: అత్తగారితో ట్రాఫిక్‌లో జరిగిన చిన్న గొడవకి పగబట్టి, ఆ గుంపు ఇంటి మీదకొచ్చి అత్తగార్ని కట్టేసి కొట్టారని చెప్పింది. తననీ ఇంట్లో పెట్టి తలుపేశారనీ, అందుకే అత్తగార్ని కాపాడుకోలేక పోయాననీ పోలీసులకి చెప్పింది.

పోలీసులు: కరోలిన్ చెప్పిన మాటల్ని నమ్మలేదెవరు? అబద్ధమని అనుకున్నారు.




| | |
|---|---|
| ఎస్పీ డెన్ బ్రే: | అడిగాడు కరోలిన్‌ని, "నీ మొబైల్‌లో రాత్రి 7:02 నిమిషాలకి మీ ఆయనతో మాట్లాడినట్టుంది? |
| కరోలిన్: | 'ఔను అప్పటికింకా ఎటాక్ జరగలేదు' |
| ఎస్పీ డెన్ బ్రే: | 'ఎప్పుడు జరిగింది'? |
| కరోలిన్: | తొమ్మిదిన్నరకి ఇరవై నిమిషాలు బీభత్సం చేశారు. వాళ్ళు వెళ్ళిపోయిన పది నిమిషాలకి కట్లు విప్పుకుని సరిగ్గా పది గంటలకి బయటపడ్డాను. సాక్షిని నేనొక్కదాన్నే గనుక నా మాటలు నమ్మరు. నేను ఈ పని చేసి ఉంటే ఈ పాటికి పారిపోకుండా ఉంటానా? |
| ఎస్పీ డెన్ బ్రే: | 7:13 ని॥లకి మొబైల్ మీద నువ్వు ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినట్టున్నావ్ 'ఎలా వుండే దానివి అత్తగారితో'? |



కరోలిన్: "ఫ్రెండ్స్‌లా వుండే వాళ్లం మేము".

ఎస్పీ డెస్ బ్రే: ఎటాక్ జరిగినప్పుడు పిల్లలెక్కడున్నారు.

కరోలిన్: నేనే పైన గదిలో దాచేశా, వాళ్ళొచ్చి నన్ను కట్టేశారు.

ఎస్పీ డెస్ బ్రే: అత్తగారు చేతికి స్మార్ట్ గ్డడియారం పెట్టుకుంటుందా? దేనికి?

కరోలిన్: మొహం కందిపోయింది.

ఎస్పీ డెస్ బ్రే: ఈ ప్రశ్నకి సమాధానము చెప్పు?

కరోలిన్: గొంతు పెగలల్లేదు. ఆందోళనగా చూసింది.

ఎస్పీ డెస్ బ్రే: జాలిగాచూశాడు. 'ఆ వాచే నువ్వు తీసేసి జాగ్రత్త పడాల్సింది... హ్ సరే, ఇప్పుడు పారి పోకుండా ఇంటి పట్టునే ఉంటావు కదూ'? అని అడిగాడు.

ఫోరెన్సిక్: ఎనలిస్ట్ రిపోర్టిచ్చాడు. ఆపిల్ స్మార్ట్ వాచే ఫిట్‌నెస్ ట్రాకింగ్ హెల్త్ వాచే ఇది. వైర్‌లెస్‌గా ఇందులోంచి ఐ ఫోన్‌ని ఆపరేట్ చేసుకోవచ్చు. ఎనర్జీ లెవల్స్, హార్ట్ రేటు, మూవ్‌మెంట్స్ అన్నీ ఇది రికార్డు చేస్తుంది. ప్రైవసీ చట్టాల ప్రకారం, ఆపిల్‌తో న్యాయపరమైన ప్రక్రియ పూర్తి చేసి హతురాలు మిర్నా డేటా పొందారు పోలీసులు.

ఎనలిస్టు: దాన్ని విశ్లేషించి, ఓ ఏడు నిమిషాలు ఈ కేసులో కీలకపాత్ర వహిస్తున్నా యని ఆ ఏడు నిమిషాలే మరణ సమయమని తేల్చాడు.

ఎస్పీ డెస్ బ్రే: డేటా అంతా పరిశీలించి, కరోలిన్‌ని ప్రవేశ పెట్టమన్నాడు.



కరోలిన్: వాలిపోయిన మొహంతో వచ్చింది.

ఎస్పీ డెస్ బ్రే: అబద్ధాలు బాగా చెప్తావే? అత్తగారు అలాంటి గడియారం పెట్టుకున్నా నువ్వు హత్య చేశావు. చేసీ ఆ స్మార్ట్ గడియారంని మాయం చేయకుండా నీ సాక్ష్యాలతో డిఫెన్స్‌కి ఇచ్చావంటే, నిన్ను చూసి జాలేస్తోంది. నువ్వెప్పుడు చంపావో ఆ వాచే చెప్పేసింది యింకేంటి?

కరోలిన్: నేను చంపలేదంటున్నాగా?

ఎస్పీ డెస్ బ్రే: వెల్, ఆపిల్ డేటా నిన్ను కాపాడుతుంది. సాయంత్రం 6:38 నిమిషాలకి మీ అత్తగారి గుండె విపరీతంగా కొట్టుకున్నట్టు డేటా చూపిస్తోంది. అంటే అప్పుడే ఆమె మీద దాడి మొదలై ఉండాలి. 6:45 కి ఆమె స్మార్ట్ వాచ్ హార్ట్ రేటు చూపించడం లేదు. అంటే గుండె ఆగిపోయిందన్న మాట. ఆ ఏడు నిమిషాల్లో అంతా అయిపోయింది. నువ్వేమో రాత్రి తొమ్మిదిన్నరకి ఎటాక్ జరిగిందన్నావ్, అప్పుడే చనిపోయిందనీ అంటున్నావ్. కట్లు కట్టుకొని కట్టు కథలు చెప్పావ్. ఆపిల్ డేటాని నువ్వు ఛాలెంజ్ చేస్తావా?

కరోలిన్: చంపలేదంటున్నాగా?

ఎస్పీ డెస్ బ్రే: నువ్వు రిపీట్ చేస్తున్న ఈ స్టేట్‌మెంట్‌కి నేను ఆశ్చర్యపడను. అత్తగార్ని చంపి మరీ ఏమి ఎరగనట్టు ఫోన్లో భర్తతో కబుర్లాడావు. ఆన్‌లైన్ షాపింగ్ కూడా చేశావు. దీనికి నిన్ను ఏమనుకోవాలి. తెలియక విసుక్కుపోతున్నాను. యూ ఆర్ అండర్ అరెస్ట్.

కరోలిన్: 'ఎందుకూ'?

ఎస్పీ డెస్ బ్రే: "అత్తగార్ని చంపినందుకు. ఆమో ఆస్తులన్నీ అనుభవించేందుకు".

కరోలిన్: "అత్తగారికి ఆస్తులున్నాయా"?

ఎస్పీ డెస్ బ్రే: "షటప్, ముందు లోపలెయ్యండి దీన్ని"! అని అరిచాడు.



"యువరానర్...

ఎంత కిరాతకంగా నేరానికి పాల్పడ్డాడో అంతే కఠినశిక్ష విధించాలని విజ్ఞప్తి చేస్తున్నాను...."యువరానర్ నేరం చేసినప్పుడు వయసుని కూడా దృష్టిలో పెట్టుకొని తక్కువ శిక్ష విధించాలని కోరుతున్నాను. ఇప్పటికే ఆరేళ్లుగా తీవ్ర మానసిక క్షోభకి లోనయ్యాడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేశాయ్, డిఫెన్స్ న్యాయవాది (అలెక్ లేటో) చెబుతున్నది వింటూ,వయసుని దృష్టిలో పెట్టుకునే ఇంత నేరం చేశాడంటారా? మిస్టర్ అలెక్ లేటో? అని ప్రశ్నించాడు జడ్జి, ముగ్గురి మొహాలు చూస్తూ బోనులో నిబడ్డాడు ఉయాజ్.

స్నేహల్ ఉయాజ్: గంపెడు బట్టలు ఉతుకుతుంటే చేతులు నొప్పెడుతున్నాయి. బకెట్లో వేసి పిండుతుంటే నీళ్లల్లో తల్లి రూపమే కన్పిస్తోంది.

తండ్రి: తల్లి తల పట్టుకుని నీళ్లలో ముంచుతూ చంపడానికి ప్రయత్నించాడు... ఒకసారి కాదు చాలాసార్లు.

సవతి తల్లి: "ఏరా! ఏంటి?" అని వీపు పగిలేలా కొట్టింది. "ఉతుకు! ఉతికితేనే నీకు బతుకు"! జుట్టు పట్టుకుని కసిదీరా వంగదీసింది.

ఉయాజ్: బాధతో అరిచాడు.



తండ్రి: అవన్నీ ఉతికాకే తిండి పెట్టాలి! అంటూ ఇంట్లోంచి అరిచాడు.

ఉయాజ్: ఉదయం నుంచీ మధ్యాహ్నం దాకా ఇంటి వద్ద బట్టలుతికితేనే ఇంత తిండి పెడతారు. ఏడేళ్ల వయసుకి ఇది పెద్ద కష్టమై పోయింది. బయట పడే మార్గం కన్పించడం లేదు. తన తల్లి ఎలా చనిపోయిందో అర్థం కావడం లేదు.

తండ్రి: లంచగొండి గోవా షిప్ యార్డులో ఉద్యోగం పోగొట్టుకున్నాడు...

ఊరిలో జనాలు: ఆమె ఆత్మహత్య చేసుకుందని కొందరు విషమిచ్చి చంపాడని కొందరూ, విషమిచ్చి తర్వాత నిప్పంటించాడని కొందరు ఏమైనా పోలీసులు పట్టుకోలేదు. వెంటనే పెళ్లి చేసుకున్నాడు.

తండ్రి: దీనికి వంతు పాడుతున్నాడు.

నరేష్: నాన్న గారికి నేను చెప్తాను.




ఉయాజ్: మన ఫాదర్ ఒక గాడిద! గాడిదన్నర గాడిద! మందుకొడుతూ చెప్తున్నాడు.

నరేష్: ఏదో ఒక రోజు మన తండ్రి మారుతాడు.

ఉయాజ్: నాకూ అప్పుడప్పుడూ పిచ్చెక్కుతూనే వుంటుంది. బ్రో, నా గురించి తల్చుకుంటే అంటూ బాటిల్ మొత్తం లేపేశాడు. మత్తులో తూలుతూ జేబులోంచి తీశాడు.

నరేష్: "ఏ ఏమిటివి"? కళ్ళు విప్పార్చుకుని చూస్తూ అన్నాడు.



ఉయాజ్: టీపాయ్ మీద (వరుసగా) పేర్చాడు మొత్తం ఐదు కత్తుల్ని.

నరేష్: అర్థంగాక, "ఎందుకవి"?

ఉయాజ్: ఇవి నా పంచ ప్రాణాలు నేను దొంగని తెల్సా నీకు, దొంగని ఎందుకయ్యాను? అంటూ నరేష్‌ను ఐదు కత్తులతో పొడిచి చంపాడు.

నరేష్: ఒంటి మీద చాలా కత్తిపోట్లు కన్పిస్తున్నాయి. పైగా మెడకి మూడు కత్తులు గుచ్చుకుని వున్నాయి. ఇంకో రెండు కత్తులు కింద పడున్నాయి. (రక్తం మడుగులైంది). 17 కత్తి గాయాలు న్నాయని పోస్ట్‌మార్టం రిపోర్టు వచ్చింది.



రెండు రోజుల తర్వాత:

ఉయాజ్: పనాజీలో బైక్ మీద స్పీడుగా దూసుకుపోతున్నాడు. సడెన్‌గా బైక్‌ని తిప్పి వెనక్కి ఉరికించాడు.

పోలిసులు: చెకింగ్‌లో వున్న సైరన్ వేసుకుంటూ కారులో వెంటబడ్డారు.

ఉయాజ్: బైక్ వదిలేసి పరుగెత్తడం మొదలెట్టాడు. పరుగెత్తలేక చేతులెత్తి నిలబడ్డాడు.

పోలీసులు: డ్రైవింగ్ లైసెన్స్ అడిగారు.

ఉయాజ్: లేదు.

పోలీసులు: బైక్ పేపర్స్

ఉయాజ్: లేవు.

పోలీసులు: ఎక్కడ కొట్టేశావ్ బండి?

ఉయాజ్: ఏదో నసిగాడు.

పోలీసులు: పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లారు.

ఉయాజ్: ఇదే కాదు, ఇంకో రెండు పోలీస్ స్టేషన్ల పరిధుల్లో చోరీ అయిన అనేక బైకుల గుట్టు విప్పేశాడు.

పోలీసులు: జేబులు చెక్ చేసి షాకయ్యారు. కొడుతూ తాళలేక్కడున్నాయి అని అడిగారు.

ఉయాజ్: అయ్యో.. ఆబ్బా... చెప్తాను... సార్! చెప్పేస్తాను.

పోలీసులు: చెప్పు మరి.

ఉయాజ్: మర్డర్ చేశా.

పోలీసులు: వెంటనే వాస్కో పోలీస్ స్టేషన్‌కి ట్రాన్స్‌ఫర్ ఏర్పాట్లు చేశారు.

ఇన్‌స్పెక్టర్: ఎందుకని ఐదు కత్తులు వాడావ్? ప్రశ్నించాడు డయాజ్‌ని.



ఉయాజ్: ఐదేళ్ళపుడు అమ్మపోయి నాకు చాలా అన్యాయం జరిగింది. అందుకే నరేష్‌ని చంపితే, నా సవతి తల్లికి అదే బాధ కలగాలి అని మర్డర్ చేశా.

ఇన్‌స్పెక్టర్: షటప్ ; నాన్సెన్స్.

మిస్టర్ అనెక్: సానుభూతి, సెంటిమెంట్లు చట్టంచూడదు కదా. సర్...? యావజ్జీవ శిక్ష... ఏమంటారు?

జడ్జి: చిరునవ్వుతో చూశాడు.

న్యాయవాధి: అలెక్ లేటో కోపంగా బయటకొచ్చేసి, యావజ్జీవ శిక్ష అమలు చేశారు. అని ఆవేశంగా ప్రకటించాడు మీడియాకి.

ఉయాజ్: ఏ ఎమోషన్ లేకుండా, వ్యానులో తరలిపోతున్నాడు ఇప్పుడు పాతికేళ్ళ స్నేహాల్ డయాజ్ జైలుకి.

ముగింపు: పాతికేళ్ళలో డయాజ్ జైలుకి.

# ఒక దృశ్యం ఒక అయ్యర్



వరి పొలాల్లో సిట్టింగ్ పెట్టారు ముగ్గురూ. చిమ్మ చీకట్లో మొహాలు కన్పించడం లేదు, మాటలే వినిపిస్తున్నాయి. ఎంగేజ్‌మెంటుకి ఎందుకొచ్చావని మధుని అడుగుతున్నాడు. మను సమాధానం చెప్పకపోవడంతో ఉన్న విస్కీ అంతా మధు గ్లాసులో పోసేశాడు లింటో.

మధు: అదంతా తాగేసి తూలుతూ, మను మొహం మీద టార్చి వేశాడు.

మను : సమాధానం చెప్పకుండా మొహం, మీద కుర్చి వేసేసరికి మండిపోయి కేబుల్ తీశాడు.

లింటో: ఆమాంతం మధు మీద పడి, కదలకుండా పట్టుకున్నాడు.



| | |
|---|---|
| మను: | కేబుల్‌తో మధు మెడ చుట్టేసి పిచ్చి కోపంతో లాగసాగాడు. ఎందుకొచ్చావ్ రా? రావొద్దంటే ఎందు కొచ్చావ్! అంటూ మధుని అలాగే ఈడ్చుకుంటూ వెళ్ళసాగాడు. |
| లింటో: | మర్నాడు వంతెన కింద బురద నీట్లోకి చూసాడు. |
| మధు చెల్లెలు: | అక్కడ లింటో అనుమానాస్పదంగా ఉన్నాడు అని గమనించింది. |
| లింటో: | శవం పైకి తేలలేదని మనుకి కాల్ చేసి చెప్పాడు. మర్నాడు ఊళ్ళో గగ్గోలు పుట్టింది. కేరళ అలపుళ జిల్లా ఎడత్తువా గ్రామమంతా వచ్చి వంతెన దగ్గర చేరింది కొయ్యబారిన మధు శవం పైకి తేలుతోంది. ఎస్సై ఆనందబాబు శవం మెడకున్న కేబుల్‌ని చూసి హత్య కేసుగా రిపోర్టు చేశాడు సిఐకి. శవాన్ని పైకి తీసి పంచనామా చేస్తుంటే అక్కడ చేరి చూడసాగారు మను, లింటోలు పంచనామా పత్రాల మీద సాక్షులుగా సంతకాలు కూడా చేశారు. |



లింటో: "మనకేం కాదుగా?"

మను: "రెండు సినిమాలు చూసి ప్లాన్ చేశా" అని నిర్లక్ష్యంగా అన్నాడు. సినిమాలా? "మరే...... 'దృశ్యం' 17 సార్లు, సేతురామన్ అయ్యర్ సిబిఐ 5 సార్లు చూసొచ్చి స్కెచ్ గీశా... ఎవరేం చేయలేరు మనల్ని'!'

మను, లింటో: జనాల సారథ్యం వహిస్తున్నారు. కాబట్టి స్థానిక పోలీసుల మీద నమ్మకం లేదు, కేసుని క్రైంబ్రాంచ్‌కి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్పీ: వారం రోజులైనా ఆందోళన తగ్గక పోవడంతో జిల్లా ఎస్పీ స్పెషల్ టీం ఏర్పాటు చేశాడు.

లింటో: "అన్నా.. మనం ఓవర్ యాక్షన్ చేశాం! మన మీద అనుమానం రాకుండా జనాల్ని రెచ్చగొట్టి యాక్షన్ కమిటీ పెట్టించాం..... బానే వుంది! కానీ, క్రైంబ్రాంచ్‌ని ఎందుకు డిమాండ్ చేశామన్నా?

మను: "రేయ్, ఇంకోటుంది... మధు చెల్లెలు లేదూ.. అది వంతెన దగ్గర నిన్ను కళ్లారా చూసినట్టు టీముకి చెప్పిందట..

లింటో: "వామ్మో! ఓరి దేవుడో!" "మధుతో ఎవరెవరు మందు కొట్టారో పేర్లు లాగుతున్నారు..." వామ్మో!... వాయ్యో!.. ఓర్నాయనో.

మను: ఛీ, నోర్మూయ్ బే అంటూ నోరు నొక్కాడు.

లింటో: "అన్నా ఓ అన్నా! మునిగింది కొంప!", ఏం పీకలేరన్నానా? పీకుతున్నారవతల!...... పాలీ గ్రాఫ్‌లైడిటెక్టర్ పరీక్షలట! నిజం కక్కిస్తారట!

వనూ: కంగారు పడ్డాడు.

లింటో: నేను లొంగిపోతానని గొడవ చేసాడు.



మను: తీవ్రాలోచనలో పడి ఇలా చెప్పాడు. "సెల్ స్విచ్ఛాఫ్ చెయ్. చేసి? తకళి పారిపో ఆ ఊరి చివర పాడుబడ్డ కొంప ఉంటుంది. అందులో దాక్కో. స్పెషల్ టీమ్: ఇప్పుడు నువ్వు సరెండర్ అవకపోయావో సాక్ష్యం లేకుండా నిన్ను కూడా లింటోని చంపినట్టు చంపేస్తాడు మను.

జఫిన్: భయపడిపోయాడు స్పెషల్ టీమ్ మాటలకి. తామిద్దరూ కలిసి లింటోని చంపేసినట్టు ఒప్పుకున్నాడు. మధుని చంపడానికి కారణం అతను మను చెల్లెలి వెంట పడుతున్నాడనీ, హెచ్చరించి ఎంగేజి మెంటుకి కూడా వచ్చాడనీ చెప్పేశాడు.

మను: జఫిన్ గాడి మాటలు నమ్మకండి సార్.. అంటూ ఏదేదో చెప్పుకుపోసాగాడు.

స్పెషల్ టీమ్: ఒకటి అడిగితే కథలా అల్లేసి వంద చెప్తున్నాడు. నాలుగు పీకితే, "దృశ్యం"లో మోహన్ లాల్ ఇలాగే పోలీసులకి చెప్పి బోల్తా కొట్టిస్తాడని దబాయించడం మొదలెట్లారు.

యాక్షన్ కమిటీ: బుర్ర తిరిగిపోయింది. మరి నాటకమేంటని నిలదీశారు.

మను: "సేతురామన్ అయ్యర్ సీబిఐ" లో జగదీష్ ఇలాగే చేస్తాడుగా... అన్నాడు వెటకారంగా....

యాక్షన్ కమిటీ:కంగు తిన్న వీరు సరికొత్త పద్ధతుల్లో దేహశుద్ధి మొదలెట్టారు.

ముగింపు.

# ఫ్రెండ్ రిక్వెస్ట్




"హాయ్" అని ఫేస్‌బుక్‌లో రిక్వెస్ట్ పంపిన అమ్మాయి ప్రొఫైల్ ఫోటో చూస్తే టెంప్టింగ్‌గా ఉంది. ఫేస్‌బుక్‌ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే ప్రకాశ్ మరో ఆలోచన లేకుండా "హలో" అంటూ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేశాడు. మాటలు కలిశాయి. పరిచయం పెరిగింది. కొన్నాళ్లకు చాటింగ్ 'హాయ్' నుంచి 'స్వీట్ డ్రీమ్స్' వరకు వెళ్లింది. ఆ అమెరికన్ యువతి పేరు ఫ్రాన్సిస్. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు ప్రకాశ్. అదృష్టం కలిసొచ్చి బాగా సంపాదించాడు. సోషల్ నెట్‌వర్క్‌లో యాక్టివ్‌గా ఉంటాడు. ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్స్ ఎక్కువే! దేశ విదేశాలకు చెందిన వారితో ఫ్రెండ్‌షిప్ చేస్తున్నాడు.



వారితో రెగ్యులర్‌గా చాట్ చేస్తున్నాడు. కొత్తగా పరిచయమైన ఫ్రాన్సిస్ చిన్న వయసులోనే అమెరికాలో మంచి ఉద్యోగం చేస్తున్నట్టు చాటింగ్ ద్వారా తెలిసింది. మెసేంజర్‌లో పర్సనల్ ఫోటోల షేరింగ్ దాకా వెళ్లింది వ్యవహారం. ఫ్రాన్సిస్ అంటే ప్రకాశ్‌కు చచ్చేంత ఇష్టం. తను లేనిదే జీవితం లేదన్నట్టుగా తయారయ్యాడు.

ప్రకాశ్: ఫోన్‌లో మెసేజ్ అలెర్ట్ సౌండ్ వినిపించగానే ఆత్రుతగా చూసాడు.

ఫ్రాన్సిస్: హాయ్ ప్రకాశ్... హౌ ఆర్‌యూ

ప్రకాశ్: ఐయామ్ ఫైన్ హౌఎబౌట్ యూ డార్లింగ్

ఫ్రాన్సిస్: దీజ్ ఆర్ మై న్యూ ఫోటోస్... సీ అండ్ ఎంజాయ్.. అంటూ కొన్ని పోస్ట్ చేసింది.

ప్రకాశ్: ఆ హాట్ హాట్‌గా ఉన్న ఆ ఫోటో చూడగానే గొంతు తడారి పోయింది. “ఇండియాకు రా... నీకు స్వర్గం చూపిస్తా.. అంటూ వెంటనే మెసేజ్ పెట్టాడు.

ఫ్రాన్సిస్: ప్రకాశ్ నేను ‘అమెరికన్ ఆర్మీలో పనిచేస్తున్నాను ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి దళాల్లో భాగంగా ఇరాక్ పంపించారని మెసేజ్ చేసింది. ఇంకో రోజు..




విలియమ్స్: ఎస్.. ఫ్రాన్సిస్ చెప్పింది ఆ డబ్బు మీకు పంపిస్తా. మీ అకౌంట్ డిటైల్స్ పంపండి. ఫారిన్ ఫండ్స్ రిసీవ్ చేసుకోవడానికి మీకు అనుమతి ఉందా?"

ప్రకాశ్: 'తెలుసుకొని చెబుతా'.

విలియమ్స్: "డియర్ బ్రో... నో ప్రాబ్లమ్.. నేను చూసుకుంటా. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీలో మా రెడ్‌క్రాస్ ఏజెంట్ మార్షల్ ఉన్నాడు. హి విల్ టేక్ కేర్ ఎవ్రీథింగ్" అంటూ మార్షల్ ఫోన్ నెంబర్ పంపాడు.




ప్రకాశ్: ఆ తరువాత మార్షల్‌తో పలుమార్లు మాట్లాడాడు. విదేశీయుల డబ్బును  భారతీయుల ఖాతాలోకి బదిలీ చేయడానికి అవసరమైన ఫార్మాలిటీస్ పూర్తి  చేయడానికి కొంత మొత్తాన్ని మార్షల్‌కు ట్రాన్స్‌ఫర్ చేశాడు. వివిధ ఫీజుల రూపేణా అప్పటికే దాదాపు కోటిన్నర రూపాయలకు పైగా మార్షల్ వసూలు  చేశాడు. అయినా ఫ్రాన్సిస్‌కు సంబంధించిన డబ్బు ఇంకా చేతికి అందలేదు.  అదే విషయాన్ని ఫ్రాన్సిస్‌కు చాటింగ్‌లో చెప్పాడు.

ఫ్రాన్సిస్: మార్షల్ నాక్కూడా ఫోన్ చేశాడు. డబ్బు వచ్చేస్తోంది నేను వస్తున్నా.

మార్షల్: డ్యూటీ ఫీజు కట్టాలి ఇదే లాస్ట్ అన్నాడు.

ప్రకాశ్: “ఇప్పటికే కోటిన్నరకు పైగా కట్టా. ఇంకా యాభై లక్షలంటే నావల్ల కాదు....” అని  ఫ్రాన్సిస్‌తో అన్నాడు.

ఫ్రాన్సిస్: చాటింగ్ ఆపేసింది.




ప్రకాశ్: అంతే..... నేను మోసపోయాను అంటూ జరిగిన కథ అంతా తెలియజేస్తూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సైబర్‌క్రైమ్ పోలీసులు: మార్షల్ ఫేస్‌బుక్ ఐడీ ఫోన్ నెంబర్ల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి ఢిల్లీలో మార్షల్‌ను పట్టుకున్నారు. అప్పుడు తెలిసింది అసలు సంగతి ప్రకాశ్‌కు. అసలు ఫ్రాన్సిస్ అనే యువతి లేదనీ, ఇదంతా విలియమ్స్, మార్షల్‌లు కలిసి ఆడిన నాటకమని.

ప్రకాశ్: మార్షల్ దొరికాడు కాబట్టి, అతడి దగ్గరి నుంచి నా డబ్బు వసూలు చేసి పెట్టమని పోలీసులను బతిమాలాడు.

పోలీస్: అయితే అప్పటికే ఆ డబ్బును వారు స్వదేశమైన నైజీరియాకు పంపారు. వెంటనే నైజీరియన్ మోసాలంటారనీ, ఆ డబ్బు రికవరీ చేయడం సాధ్యం కాదనీ, ఆ మొత్తం ఇప్పటికే అనేక చేతులు మారి ఉంటాయని చెప్పారు.

ప్రకాశ్: బిక్కమొహం వేశాడు.

ముగింపు: అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌ను యాక్సెప్ట్ చేస్తే ఇలా జరుగుతుంది.

PEDDAPOLLA MADHURI

# ఐటి ఉద్యోగిని హత్య



మిన్ను: మిత్రమా నీవచట కుశలమా! నేను ఇచట కుశలమే..

మౌని: నేను ఇచట కుశలమే

మిన్ను: ఆ మౌని ఈ రోజు వార్తలు చూశావా!

మౌని: ఏం వార్తలు?

మిన్ను: ఈ రోజు ఓ సంఘటన జరిగింది బెంగుళూరులో జేపినగర్‌లో ఓ ఐటి  అమ్మాయి సురేఖని హత్య చేశారు. ఐటిలో తనతో పాటు ఉద్యోగం చేసే వాళ్ళు (కొలిగ్స్) మెసేజ్ పంపారంట! రేపు ఉదయం ఇక్కడికి చేరుకోవచ్చు.

మౌని: మరి కమీషనర్ గారు ఏమని చెప్పారు.

మిన్ను: పార్మాలిటిస్ పూర్తి చేసి ఎంక్వయిరీ మొదలు పెట్టండి అని చెప్పారు.

మౌని: ఎంక్వయిరీలో ఏమని తెలిసింది.



మిన్ను: క్రైమ్‌సీన్ చూస్తుంటే ఎవరో బాగా తెలిసిన వ్యక్తి హత్యకు పాల్పడినట్టుగా అనిపిస్తుంది. అంటూ కొన్ని సూచనలిచ్చి అక్కడి నుంచి వెళ్ళిపోయారు. కమిషనర్. రక్తపు మడుగులోని నిర్జీవంగా కనిపించిన సురేఖ మెడను కోశారు. శరీరం నిండా అనేక కత్తిపోట్లు. ఆమె మీదున్న లంగా షర్ట్ రక్తంతో పూర్తిగా తడిచిపోయి ఉన్నాయి. ఇవి అన్ని చూసి కమీషనర్ గారు చాలా బాధపడ్డారు.

మౌని: సురేఖకి కుటుంబ సభ్యులు ఎవరూ లేరా? వారు ఎక్కడ ఉంటారు.

మిన్ను: ఆమె గత నాలుగు నెలలుగా ఒంటరిగా ఉంటూ ఐటి ఉద్యోగం చేస్తుంది. తన తల్లిదండ్రులు అస్సాంలో, తన భర్త కటక్‌లో ఉంటారు.

మౌని: మరి వారికి సమాచారం అందిందా?




| | |
|---|---|
| మిన్ను: | సిబ్బంది ఆ జనాల్ని కంట్రోల్ చేస్తున్నారు. ప్రజలందరు పోలీస్‌లని ప్రశ్నించారు. |
| మౌని: | అవునా! ఏమని ప్రశ్నించారు. |
| మిన్ను: | నగరం నడిఒడ్డున పట్టపగలే హత్య జరిగింది. ఈ నగరంలో మహిళలకు రక్షణ లేదా? అని ప్రజలు పోలీస్‌లని ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీస్‌లు నగర పోలీస్ కమీషనర్ శంకర్ బిదిరికి సమాచారం అందించిన కాసేపటికి పోలీస్ కమీషనర్ అక్కడికి చేరుకున్నారు. కమీషనర్ గారిని జేపినగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సురేఖ హత్య జరిగిన ప్లాట్‌లోకి తీసుకెళ్ళారు. |
| మౌని: | అవునా! నేను చూడలేదు. ఎందుకు హత్య చేశారు? ఎవరు చేశారు? ఎప్పుడు జరిగింది? కారణం ఏమిటి? మరి కమీషనర్ గారు ప్లాట్‌లోకి వెళ్ళాక ఏం జరిగింది? |




మిన్ను: ఎందుకు హత్య చేశారో తెలియదు గానీ అ ఆపార్ట్‌మెంట్‌లో సురేఖ ఒంటరిగా ఉండడం చూసి ఫ్లాట్‌లోకి దూరి ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.

మౌని: మరి పోలీస్‌లకి సమాచారం ఎవరు అందించ లేదా?

మిన్ను: పోలీస్‌లకి సమాచారం అందించిన వెంటనే పోలీస్ సిబ్బంది అంత వచ్చి హత్య జరిగిన అపార్ట్‌మెంట్ ముందు వందల సంఖ్యలో ఐటి ఉద్యోగులు పరిగెత్తుకుంటూ రావడంతో వారిని పోలీస్‌లు కంట్రోల్ చేశారు.

మౌని: అవునా! మరి సురేఖ బాడీ పోస్టుమార్టంకి పంపలేదా?

మిన్ను: పంపారు సురేఖ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బెంగుళూరులోని కెంపగూడ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలించారు పోలీసులు.




నాగరాజు అనే వ్యక్తి కూతురిని ఎత్తుకెళ్ళారు. తన కూతురిని ఎవరు ఎత్తుకెళ్ళారు అనే విషయాన్ని తెలుసుకోవాలని అతడు డిటెక్టివ్ శరత్‌ని కలిశాడు. వీరి ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ.

శరత్: నాగరాజు వైపు విస్మయంగా చూశాడు.

నాగరాజు: సార్ మీరు ఈ కేసు టేకప్ చేసి నిజా నిజాలు తెల్పాలి నిర్భయంగా చెప్పాడు.

శరత్: అప్పుడు అతనికేసి మరింత పరిశీలనగా చూసి ఈ కేసు నేనే పరిశోధించాలని మీరు ఎందుకు అనుకుంటున్నారు? అని సూటిగా అడిగాడు శరత్.



నాగరాజు: సార్ నా కూతురి సంగతి నాకు తెలుసు అది కరాటే ఫైటర్, షూటర్. అలాంటి దాన్ని ఎవరో తుపాకీ చూపించి బెదిరించి ఎత్తుకుపోయారంటే నేను నమ్మను కూతురు పట్ల తనకున్న నమ్మకం విశ్వాసాన్ని అతడికి వివరించాడు.

శరత్: అతడికి తన కూతురి పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసాన్ని తొణికిసలాడటం గమనించాడు.



మమతకి పెద్దలు కుదిర్చిన మానవ్‌తో పెళ్ళి జరిగింది. వారం రోజులు ఇద్దరూ హనీమూన్‌కి వెళ్ళివచ్చారు. మణికొండలో ఓ ఇల్లు కొన్నారు. చుట్టూ అంతగా ఇళ్ళు లేవు. ఇప్పుడిప్పుడే
కడుతున్నారు.



శరత్: ఓ రోజు రాత్రి దుండగులు ఇంట్లో ప్రవేశించి మానవ్‌ని కాల్చి మమతను ఎత్తుకు పోయారు. ఇంట్లో విలువైన వస్తువులు డబ్బు ఎత్తుకు పోయారు.

నాగరాజు: ఈ కేసు అప్పగించిన కొన్ని రోజులకి మమత ఇంటి ల్యాండ్‌లైన్ నంబర్‌కి ఫోన్ చేసి నేను క్షేమంగా ఉన్నాను. తనని వెతకవద్దని, వెతకాలని ప్రయత్నిస్తే తన ప్రాణానికి ముప్పు ఉంటుందని చెప్పింది. తన నుంచి మళ్ళీ ఫోన్ రాలేదు. అంతరాష్ట్ర ముఠాయే ఈ దోపిడీకి పాల్పడిందని పోలీసు దర్యాప్తులో భావించారు కానీ ఆధారాలు దొరకలేదు.



శరత్: తుపాకీ గాయాల నుంచి మానవ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటూన్నాడు. 'అంటే' మీ అమ్మాయి గురించి నేను తెలుసుకుంటాను.

నాగరాజు: అది ఏమైపోయిందో వాళ్ళు దాన్ని ఏం చేశారో? దాని జాడ తెలుసుకోవడం ముఖ్యం, అప్పటి వరకు నాకు శాంతి లేదు.

శరత్: కొన్ని రోజుల తరువాత నాగరాజుని పిలిచి, నీ కూతురు కావాలనే వేరేవాడితో వెళ్ళిపోయింది. తన స్నేహితురాలి ద్వారా మాకు ఈ విషయం తెలిసింది. ఆమెపైన అనుమానం రావద్దని ప్రియుడి సహాయంతో నీ అల్లుడిని చంపించి వెళ్ళిపోయింది.



అర్థరాత్రి ఊరుబైట పాడుబడ్డ బంగళా పెద్ద పెద్ద స్తంబాలతో పెచ్చులూడి పోయి పాకురుపట్టినగోడలు అసహ్యంగా ఉన్నాయి. హోరుగాలి. చెక్క తలుపులు, కిటికీలు టపటపా కొట్టుకుంటున్నాయి. జడలదయ్యాల్లా చెట్లు తలూపుతున్నాయి. ఎలాంటివారికైనా భయంపుట్టించే వాతావరణం అది.

అమ్మాయి: బంగళాలో హాలు మధ్య స్ట్రెచర్‌పై ఇనుప గొలుసుల బందీలో ఉంది. దిక్కులు పిక్కటిల్లేలా హృదయ విదారకంగా అరుస్తోంది. నల్లటి గౌన్లు ధరించిన కొందరు చుట్టూ మూగారు. వాళ్ల కళ్ళు రక్తపుముద్దల్లా ఎర్రగా మెరుస్తున్నాయి. వాళ్ల చేతిలో రంపాలు, కత్తులు ఉన్నాయి. వాళ్ళు ఆమెకు ఆపరేషన్ చేయడానికి సిద్ధమయ్యారు. “ఈమె మొహం పాలిపోయింది అర్జంటుగా రక్తం ఎక్కించాలి” అని ఆదేశించాడు.



ఒక వ్యక్తి: అమ్మాయి చెయ్యి గట్టిగా పట్టుకొని నోటి దగ్గరకు తీసుకొని పండ్లు దిగబడేలా కొరికి రక్తం జుర్రుకోసాగాడు.

అమ్మాయి: ఆమె పెదవులు, నోరు ఎర్రని ఎరుపుతో భయం పుట్టేలా ఉన్నాయి.

డైరెక్టర్: కట్... అన్నాడు. వెల్‌డన్ అనుషా, షాట్ అద్భుతంగా వచ్చింది. థియేటర్‌లో అందరు ఊపిరి బిగపట్టి చూస్తారు.

అమ్మాయి: అభినందనగా థ్యాంక్యూ సార్, మనకు కావల్సింది కూడా అదే కదా! తన చెయిర్‌లో కూర్చుంటూ ఫ్రెండ్ ప్రవీణ్ కోసం చుట్టూ చూసింది అనూష.

అనూష: "నా ఫ్రెండ్ ప్రవీణ్ ఎక్కడికెళ్ళాడు!" మేకప్‌మెన్‌ను అడిగింది.

మేకప్‌మెన్: చూడలేదు అన్నాడు.

డైరెక్టర్: ప్యాకప్ చెప్పాడు (దాంతో కొండాపూర్‌లోని తన ప్లాటుకు)

అనూష: దాంతో కొండాపూర్‌లోని తన ప్లాటుకు చేరుకొని ప్రవీణ్‌కు రింగ్ ఇచ్చింది హలో...

ప్రవీణ్: ఆ హల్లో..

అనూష: "ఏయ్.. సడెన్‌గా ఎటెళ్ళిపోయావు"?

ప్రవీణ్: నిజం చెప్పమంటావా!, నాకు హర్రర్ సినిమాలంటే భయం బాబూ! అందులో నిన్ను అలా దయ్యం వేషంలో, చూసి చచ్చే భయం వేసింది.



అనూష: పగలబడి నవ్వింది. "సరేగానీ నువ్వెక్కడున్నావు"?

ప్రవీణ్: "సబ్ వే రెస్టారెంట్‌లో డిన్నర్ చెద్దాం రా".

అనూష: ఓకే... అంటూ కారెక్కి, "సబ్‌వే కి పోనీ" అంది డ్రైవర్‌తో.

ప్రవీణ్: పిజ్జా, కోక్ ట్రేలో పెట్టకొని కూర్చున్నాడు.

అనూష: "సినిమా అన్నాక రక రకాల వేషాలు వేయాల్సి వస్తుంది. ఇప్పుడీ సినిమాలో దయ్యం వేషం, రేపు ఇంకో సినిమాలో దేవత వేషం... ఇప్పుడు భయపడ్డావ్, అప్పుడు పూజలు చేసి కొబ్బరికాయ కొడతావా ఏంటి?

ప్రవీణ్: "నువ్వన్నది నిజమేగాని, భయం వేసింది నాకు" అతని అమాయకపు మాటలు వింటుంటే అనూష కళ్లల్లో నీళ్ళు నిండిపోయాయి.

అనూష: "ఓ.కే. బాబా ఇక దయ్యం వేషాలు వెయ్యను సరేనా! నాకు మాత్రం అవన్నీ ఇష్టమంటావా? ఈ ఫీల్డ్‌లో కట్‌థ్రోట్ కాంపిటీషన్ నిలదొక్కుకోవాలంటే ఇలాంటివి తప్పవు". ప్రవీణ్ చెయ్యి తన చేతిలోకి తీసుకొని మృదువుగా నొక్కుతూ అంది. "నీలో నాకు నచ్చింది ఈ అమాయకత్వమే..."

ప్రవీణ్: సెల్ మ్రోగింది, ఫోన్ ఆన్ చేసి వింటున్న మొహంలో రంగులు మారాయి. కాల్ కట్ చేవాడు.

అనూష: "ఎవరూ"?

ప్రవీణ్: వాడే ఆ రాస్కెల్ వినోద్..

అనూష: "ఏ మంటాడు"?



ప్రవీణ్: "నిన్ను నేను వదిలెయ్యాలట, వదలకపోతే నిన్ను నాకు దక్కకుండా చేస్తాడట" ఆందోళనగా అన్నాడు.

అనూష: "వాడి మొహం... మనల్నేమీ చెయ్యలేదు. నా వెంటపడొద్దని ఓసారి గట్టి వార్నింగ్ ఇచ్చాకదా? వాడి గురించి ఆలోచించి మనసు పాడు చేసుకోకు, కమాన్ చేర్ అప్" ప్రవీణ్ కళ్ళల్లోకి లాలనగా చూస్తూ చెప్పింది.

వినోద్: అదే హోటల్లో ఓ మూల కూర్చున్నాడు. కాల్ కట్ అవగానే తన ఎదురుగా ఉన్న పిజ్జాను కత్తితో కసాకసా పొడవసాగాడు.

రీచా: "ఏయ్! ఏవిటూ పని? దాని కోసం నువ్వు రాక్షసుడిలా మారతావా"? అని అడిగింది.

వినోద్: "అప్పలమ్మలా ఉండే అనూషను ఈ ఫీల్డుకి తెచ్చింది నేను. అది నాకు దక్కకుండా మరొకరి సొత్తు కావడం భరించలేను, అనూష నీ ఫ్రెండ్ కదా రీచా, నువ్వు నాకో సహాయం చేశావంటే అనూష ప్లేస్ నీదే".

రీచా: "నిజంగానా! చెప్పు ఏం చెయ్యాలి"?

వినోద్: "అయితే విను" అంటూ రీచా చెవిలో గుసగుసలాడాడు.

ప్రవీణ్: అర్ధరాత్రి వేళ, సెల్‌ఫోన్ మోగింది. అనూష నెంబర్ చూస్తూనే ఆన్ చేశాడు.

అనూష: "హలో", "హలో ప్రవీణ్, అర్జెంటుగా మా ఇంటికి రా.."

ప్రవీణ్: ఏంటి సడన్‌గా, ఎనీ ప్రాబ్లమ్? ఆదుర్దాగా అడిగాడు.

అనూష: "పిలవగానే పరుగెత్తుకుంటూ రాకుండా ఈ పిచ్చి ప్రశ్నలేంటి"? విసుగ్గా అంది.

ప్రవీణ్: "సరే వస్తున్నా" అంటూ వెంటనే బైక్‌పై బయలుదేరాడు.

ప్రవీణ్: రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. కొండాపూర్‌లో అనూష ఇంటికి పది నిమిషాల్లో చేరుకున్నాడు. బైక్ పార్క్ చేసి లోనికెళ్ళాడు. డోర్ తియ్యగానే హాల్లో చీకటి, అనూష బెడ్రూమ్‌లో కూడా చీకటి చీకట్లో గోడ తడిమి లైట్ వేశాడు. నిర్జీవంగా ఉన్న అనూష ఫ్యాన్ సీలింగ్‌కు వేలాడుతూ కనిపించింది. అనూషా..!....!! దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు.

ఎస్.ఐ: రామదుర్గం పోలీస్ స్టేషన్‌లో అతని అసిస్టేంట్ పురుషోత్తం సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నాడు. వాచ్ మెన్ మంగళ్‌సింగ్‌ను పనిమనిషి సుశీలను విచారించాడు. వాళ్ళిద్దరిది ఒకటే సమాధానం.

వాచ్‌మెన్, పనిమనిషి: అమ్మగారు పొమ్మన్నదే తడవుగా ఇద్దరం ఇళ్ళకు వెళ్ళిపోయామనీ, ఇలా జరుగుతుందని ఊహించలేదని చెప్పారు.

స్నేహితులు: అనూష ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదు. చాలా ధైర్యస్తురాలు, మరి ఈ మెడకు ఉరితాడేంటో మిస్టరీగా ఉంది ఎవరో ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు.

ఎస్.ఐ మధుకర్: ఎందుకు హత్య చేశావు చెప్పు? అంటూ ప్రవీణ్‌ను కళ్ళలోకి సీరియస్‌గా చూస్తూ అడిగాడు.

ప్రవీణ్: వందసార్లు అడిగినా నా సమాధానం ఒక్కటే, అనూషను హత్య చేయలేదు, అర్ధరాత్రి తను ఫోన్ చేస్తే ఇక్కడికి వచ్చాను, నేను వచ్చే సరికే ఆమే ఉరి వేసుకుంది. అయినా మేమిద్దరం త్వరలో పెళ్ళిచేసుకోబోతున్నాం. అలాంటప్పుడు నా ప్రేయసిని ఎలా చంపుకుంటాను? వెంటనే ఏదో గుర్తొచ్చినట్లు, జేబులో నుంచి సెల్‌ఫోన్ తీసి అనూష కాల్ చూపించాడు.

ఎస్.ఐ మధుకర్: సరిగ్గా రాత్రి 11:40 గంటలకు ఆ కాల్ రికార్డ్ అయింది. పన్నెండు వరకు తను ఇక్కడికి చేరుకున్నాడు. దీర్ఘంగా ఆలోచిస్తూ ఇదంతా 20 నిమిషాల్లో జరిగిందన్న మాట. ఆ రాత్రి అనూష పని వాళ్ళను ఎందుకు వెళ్ళిపొమ్మంది? ప్రవీణ్‌కు ఎందుకు ఫోన్ చేసింది.

అసిస్టెంట్ పురుషోత్తం: పోస్టుమార్టం నుంచి వచ్చిన శవాన్ని పరిశీలించాడు. కాంపౌండ్‌వాల్ దగ్గర ఓ ముఖ్యమైన క్లూ దొరికింది.



వినోద్: అసహనంగా అటూ ఇటూ తిరుగుతూ ఉన్నాడు.

రీచా: కంగ్రాట్స్! అనుకున్నది సాధించాం, ఎవరికీ అనుమానం రాలేదు. ఇక అనూష ప్లేస్‌లో నేనేగా హీరోయిన్ అంటూ అతన్ని హత్తుకుంది.

వినోద్: అంత సవ్యంగా జరిగింది. కానీ నేను గోడ దూకుతుంటే ఒక పొరపాటు జరిగింది.

రీచా: ఏమిటి?

వినోద్: చెబుతుంటే ఆమె మొహం వివర్ణమైంది.

రీచా: ఇప్పుడెలా? ఆందోళనగా అంది.

ఎస్.ఐ: కంగారు పడకండి అది మా దగ్గర పదిలంగా ఉంది. ఆ మాటలు వినేసరికి గుండె ఆగినంత పనైంది.

లీచా, వినోద్: ఎవరు మీరు? ఏం మాట్లాడుతున్నారు. కంగారుగా అన్నారు.

ఎస్.ఐ: అనూష సెల్‌ఫోన్ మా దగ్గర భద్రంగా ఉంది అందులోని కాల్‌డేటా మొత్తం రికార్డ్ చేశాం. అనూషను హత్య చేసింది మీరే".

లీచా: "నాకేం తెలియదు" బుకాయించబోయింది.

ఎస్.ఐ: నిజమే, కానీ వినోద్ చెప్పినట్లు చేశావ్ అంటూ జరిగింది కళ్లకు కట్టినట్టు చెప్పాడు.

లీచా: అనూష, లీచా క్లోజ్‌నెస్‌తో ప్రవీణ్ గురించి అడిగింది.

అనూష: ప్రవీణ్ చాలా భయస్తుడు అని చెప్పింది.

లీచా: "ఓస్ దానికింత కంగారెందుకు మనం ఎలాగూ నటిస్తుంటాం. కదా ఓ డెత్‌సీన్ నటిస్తే సరి అతని భయంపోతుంది" అని ఐడియా చెప్పింది. ప్రవీణ్‌ను ఇంటికి పిలిపించి ఆ సమయానికి ఉరేసుకుంటున్నట్టు నటించా అతను భయపడుతున్నప్పుడు సర్‌ప్రైజ్‌గా కళ్ళు తెరిస్తే చాలు అతని భయంపోతుంది. అని సలహా ఇచ్చింది.

అనూష: అమాయకురాలు నిజమేనని నమ్మింది. ఆ ప్లాన్‌లో భాగంగా పనివాళ్లను వెళ్లిపొమ్మంది. రాత్రి ప్రవీణ్‌కు ఫోన్ చేసింది. అతను వీధి చివరకు రాగానే లీచాకు ఫోన్ చేసి చెప్పమంది.

లీచా: అనుకున్న ప్రకారం రింగ్ ఇచ్చింది. ఇక్కడే ఊహించనిది జరిగింది. లీచా లైట్లు ఆర్పేసింది.

వినోద్: చీకట్లో లోపలికి ప్రవేశించాడు తలుపు తెరవలేకపోయాడు. ఆ లోపే, పరిహాసానికి చేసిన డెత్‌సీన్ ఆనూష ప్రాణాలు తీసింది. అనూష చేతిలో సెల్ తీసుకొని గోడ దూకుతుంటే ఆ సెల్‌ఫోన్ పడిపోయింది. అది ఎస్.ఐ కి దొరి కింది. వాళ్ల సంభాషణంతా ఆ సెల్‌లో రికార్డ్ అయింది" చెప్పాడు మధుకర్. ఇంతలో అసిస్టెంట్ పురుషోత్తం పోలిస్ బృందంతో అక్కడకు చేరుకొని వినోద్, లీచాలను అరెస్టు చేశాడు.

ముగింపు.

PEDDAPOLLA MADHURI

# హెల్ప్ మీ ప్లీజ్



"ఏంటీ.. సమియాకు క్యాన్సరా? ఆశ్చర్యంగా అంది ప్రియ అవునే... ఫేస్‌బుక్‌లో ఈ పోస్ట్ చూడు..... హాస్పిటల్ రిపోర్ట్లు కూడా ఉన్నాయి.... అంటూ తన ఫ్రెండ్‌కు వాటిని చూపించింది నవ్య. పాపం... దానికి ఇంత చిన్న వయసులోనే క్యాన్సరా... అన్‌బిలీవబుల్.." అంటూ తలపట్టుకుంది ప్రియ. "హాస్పిటల్ ఖర్చులకు సాయం కూడా అర్థిస్తోంది వెంటనే తను ఇచ్చిన అకౌంట్‌కు ఎంతో కొంత అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేద్దాం...

ప్రియ, నవ్య: "ఓకే మన ఫ్రెండ్స్‌కు కూడా దీన్ని ట్యాగ్ చేద్దాం. ఎవరెక్కడున్నా విషయం తెలుసుకొని వీలైనంత సాయం చేస్తారు కదా..." "గుడ్ ఐడియా..... అంటూ ఫేస్‌బుక్‌లోని ఆ మెసేజ్‌ను మిగతావారికి ఫార్వర్డ్ చేశారు. వెంటనే చెరో లక్ష రూపాయలు సమియా ఇచ్చిన అకౌంట్ నంబర్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అమెరికాలోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నారు.
వారిద్దరూ ఒకప్పుడు సమియా క్లాస్‌మేట్స్.



ఫాతిమా: "ఎక్స్‌క్యూజ్‌మీ.. పేషంట్ పేరు సమియా.. మొన్నే మీ హాస్పిటల్‌లో క్యాన్సర్‌కు సర్జరీ చేయించుకుంది. తను ఏ రూమ్‌లో ఉందో చెప్పగలరా అంటూ రిసెప్షన్‌లో ఎంక్వయిరీ చేసింది.

రిసెప్షనిస్ట్: "పేషంట్‌కు మీరేమవుతారు?

ఫాతిమా: మేమిద్దరం సమియా స్నేహితులం. సౌదీ నుండి వచ్చాం. ఫేస్‌బుక్‌లో విషయం తెలుసుకుని ఉండబట్టలేక వచ్చేశాం.

రిసెప్షనిస్ట్: 'జస్ట్ ఎ మినెట్' అంటూ ఇన్‌పేషంట్ లిస్ట్ చెక్ చేసింది. పేషంట్ పేరు మ్యాచ్ కాలేదు. మరోసారి చెక్ చేసింది. మేడమ్ సమియా పేరుతో ఎవరూ లేరు.

"అదేంటీ.... ఫేస్‌బుక్‌లో తన కేస్ షీట్స్ కూడా పెట్టింది. కదా..." అంటూ ఫేస్‌బుక్‌లోని ఆ కాపీలను చూపించింది.

హాస్పిటల్ సిబ్బంది: ఆ కేస్‌షీట్స్‌ను చెక్ చేసిన వాళ్ళకి అసలు విషయం అర్థమైంది.



ఫాతిమా, ఆసుపత్రి యాజమాన్యం: బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుతో ఎంక్వయిరీ మొదలెట్టారు.

పోలీసులు: ఫేస్‌బుక్‌ను అడ్డుపెట్టుకుని సమియా చేసిన మోసం తేటతెల్లమయ్యింది.

ఇన్‌స్పెక్టర్: "ఒకటి కాదు రెండు కాదు సమియా వసూలు చేసిన మొత్తం నలభై లక్షల రూపాయలకు పైగా అని తేలింది...." అన్నాడు. సమియా అకౌంట్ వివరాలు బ్యాంకు నుంచి సేకరించారు కానీ అప్పటికే ఆమె ఆ డబ్బు విత్‌డ్రా చేసుకుంది". అన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్సై.

ఎస్సై: ఇలా మోసం చేయవచ్చనే ఐడియా ఆమెకు ఎలా వచ్చిందో? సమియాకు క్యాన్సర్ లేదు.



ఎస్పై: ఆమె తండ్రికి ఉంది. ఆయన్ని బంజారాహిల్స్‌లోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అక్కడికి వెళ్లిన తర్వాత క్యాన్సర్ బాధితులకు సాయం చేసేందుకు కొన్ని వెబ్‌సైట్లు ఉన్నాయని తెలుసుకుంది. వెంటనే తనే క్యాన్సర్ పేషంట్‌గా అవతారమెత్తి డబ్బు సంపాదించాలనుకుంది. తండ్రి వ్యాధి విషయమై అక్కడి వైద్యులతో మాట్లాడుతున్నపుడు వీడియోలు తీసింది. ప్రిస్క్రిప్షన్‌పై ఉన్న తండ్రి పేరు తీసేసి తన పేరు చేర్చింది. వాటిని ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేస్తూ తన దయనీయ పరిస్థితిని వివరించి సాయం చేయాలనుకునేవారి కోసం బ్యాంకు అకౌంట్ నంబరు కూడా సాయం చేశారు. మొత్తానికి క్యాన్సర్ పేరిట అందరికీ టోకరా ఇచ్చిందన్నమాట...." అంటూ సమియా గురించి మొత్తం ఎంక్వయిరీ చేసి సమియా కోసం గాలింపు చర్యలు మొదలెట్టారు.

ముగింపు: ఫేస్‌బుక్‌లో అప్పుడప్పుడు ఇలాంటి ఫేక్ రిక్వెస్ట్‌లు కూడా వస్తున్నాయనే విషయాన్ని అందరూ గుర్తించి అప్రమత్తంగా ఉండాలంటున్నారు పోలీసులు.



చెత్త ఏరుకునే ఇద్దరు కుర్రాళ్ళు ఆ బాక్సు చుట్టూ తిరిగి చూస్తున్నారు. ఒక బాక్సులోంచి కొయ్యబారిన చెయ్యి ఒకటి బయట వేలడుతోంది. డంప్‌యార్డ్‌లో రెండు బాక్సుల్లో రెండు అర్ధనగ్న శవాలు. ఒక శవం చిత్రకారిణి హేమది, రెండో శవం ఆమె లాయర్ హరీష్‌ది... ముందు రోజే వీళ్ళిద్దరి మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. ముంబయి చిత్రకళా ప్రపంచం హాహాకారాలు చేసింది ఆ ఆకృత్యానికి...

ఇన్‌స్పెక్టర్ సుధీర్: దాల్వేతో కాండివిలాలోని లాడ్జ్‌కి బయల్దేరాడు.

అమిత్ పాఠక్: ఇంకోవైపు ఇక్కడికి దూరంగా వారణాసి రైల్వే స్టేషన్ దగ్గర, అనుమానాస్పదంగా కన్పిస్తున్న ఒకన్ని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పట్టేసుకున్నాడు. వాడి దగ్గర ఏటీఎం కార్డులు , సిమ్ కార్డులు చూసి ఎక్కడివిరా ఇవి? అని రెడు పీకాడు. ఇన్‌స్పెక్టర్ దాల్వే ఒక ఫ్యాబ్రికేషన్ యూనిట్ ద గ్గర ఆగాడు. యూనిట్‌కి తాళం వేసి వుంది. శవాలు దొరికిన కార్డు బోర్డు బాక్సుల మీద వాటి తయారీ వివరాలు ఈ అడ్రస్‌వే ఉన్నాయి.

హేమ: చివరి కాల్ ఈ ఏరియాలోని విద్యాధర్‌కే వచ్చింది.

విద్యాధర్: ఈ యూనిట్ ఓనర్.




దాల్వీ: ఫోన్ పలకడం లేదు చుట్టు పక్కల ఇళ్లలో సీసీటీవి ఫూటేజ్ పరిశీలించడం మొదలెట్టాడు. ఒక ఫూటేజ్ గత రాత్రి యూనిట్‌లోంచి ఒక వ్యాన్ బయటికి పోతూ కన్పించింది. గంటలో ఆ వ్యాన్ డ్రైవర్ విజయ్ దొరికాడు.

డ్రైవర్ విజయ్: "తెలీదు సార్, వాటిలో శవాలున్నాయని తెలీదు. లోపలేం జరిగిందో నాకు తెలియదు.

దాల్వీ: "ఎక్కించిందెవరు, దింపిందెవరు బాక్సుల్ని? అది చెప్పు!

డ్రైవర్ విజయ్: "యూనిట్ వర్కర్స్ సార్ ఆజాద్, ప్రదీప్, సాధు.

పాఠక్: 'హేమ గార్ని చంపేశారా? అని పై అధికారులకి సమాచార మందించేశాడు.

విజయ్‌ని దాల్వీ: ఓనర్ ఎక్కడ? అప్పటికే సమాచారముంది.



హేమ: ఫ్యాబ్రికేషన్ యూనిట్లో సంబంధించిన పనులు చేయిస్తుందనీ, చనువుతో విద్యాధర్ ఐదు లక్షలు అప్పు తీసుకున్నాడు.

విజయ్: ఆ డబ్బు వల్ల వారి ఇద్దరి మధ్య గొడవలవుతున్నాయి. సాధుతో కలిసి విద్యాధర్ పారిపోయాడని చెప్పాడు.

సాధు: వారణాసిలో దిగి, లొంగిపోతానని వెళ్ళిపోయాడు సార్.

దాల్వీ: వర్కర్స్ ఆజాద్, ప్రదీప్‌లని ముంబయిలోనే పట్టుకున్నాడు. మరోవైపు వారణాసిలో సాధు దొరికాడని సమాచారమందింది.

విద్యాధర్: పోలీసులు గాలిస్తున్నారు అని తెలిసింది.

దాల్వీ: అజాద్, ప్రదీప్‌లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ఎందుకు చంపారు? అడిగాడు నిందుతుల్ని.

విద్యాధర్: నీకివ్వాల్సిన అమౌంట్ గురించి ఒక అండర్‌స్టాండింగ్‌కొద్దాం, రా ! అని కల్ చేశాడు.

హరీష్: హేమ 65 ఏళ్ల సీనియర్ లాయర్ కలిసి బయల్దేరింది.

విద్యాధర్: 'ఆర్టిస్టుగా నీ డిమాండ్ తగ్గిందనుకుంటా, లేకపోతే అమౌంట్ కోసం నా వెంటపడవ్' అన్నాడు. హేమ యూనిట్‌కి రాగానే 40 ఏళ్ల హేమని జాలిగా చూడసాగాడు.

హరీష్: "విషయం చెప్పు" అన్నాడు సీరియస్‌గా.



హేమ: 'సెటిల్ చేయల్సిందే నా టోటల్ అమౌంటుని'! అంది సీరియస్‌గా.

విద్యాధర్: 'చేస్తా'! సెటిల్ చేస్తా అందుకేగా పిల్చా... అని సైగ చేశాడు.

అజాద్: సైగనందుకుని కర్చీఫ్‌తో హేమ మీద పడ్డాడు.

విద్యాధర్: ఆమె కదలకుండా వెనక నుంచి పట్టుకున్నాడు.

హేమ: ఏం చేస్తున్నారు మీరు.... అని ఎలాగో కూడదీసుకుని ఆజాద్ చెంప మీద బలంగా కొట్టింది.

విద్యాధర్: ఏం చేయాలో డిల్లీ నుంచి ఆదేశాలందాయి.



ఆజాద్: పెనుగులాడుతున్న హేమకు ఊపిరాడకుండా చేస్తున్నాడు.

హరీష్: ఏంట్రా ఈ అన్యాయం! అంటూ అరిచాడు.

చింతన్: ఇలాగే స్టోరీబోర్డ్ వేసి పంపాడు ఢిల్లీ నుంచి.

హేమ: మాటలు రావడం లేదు. ముక్కు మీద పెట్టి నొక్కుతున్న కర్చీఫ్ ఘాటు వాసనకి కాళ్ళు చేతులు వేళాడేస్తోంది.

హరీష్: రేయ్ చచ్చిపోతుంది రా! అరిచాడు మళ్ళీ.

చింతన్: చంపమంటూ 22 లక్షలకి కాంట్రాక్టు ఇచ్చాడు చిత్రకారుడు.

హేమ: ఢుబ్బుమని కిందపడింది.

హరీష్: అదిరిపోయాడు.

సాధు: విడిపించుకోబోతే లాగి కొట్టాడు.

విద్యాధర్: ప్రాణంలేని హేమని

చింతన్: వాడుండకూడదు సాక్షి

విద్యాధర్: సైగలు చేశాడు.

ఆజాద్: సుత్తులు రాడ్లు అందించాడు. ప్రదీప్‌కి.

హరీష్: బెదిరిపోయి చూస్తున్నాడు.

విద్యాధర్: అప్పుకోసం కాదు, కోర్టు తీర్పుకోసం హరీష్‌ని కొట్టారు సుత్తెలతో, రాడ్లతో.

ముగింపు: తీర్పు ప్రకారం హేమకి 16 లక్షలు చెల్లించి, ప్రతి నెలా 40 వేల భరణం పంపడం అస్సలు ఇష్టం లేదు. మాజీ భర్త ప్రముఖ చిత్రకారుడు చింతన్‌కి.



వసంతనగర్ కాలనీ.... సంక్రాంతి పండగ సందర్భంగా దాదాపు కాలనీ వాసులంతా వారి, వారి గ్రామాలకు వెళ్ళారు. ఆ రోజు శనివారం కాలనీలో సంత జరుగుతుంది. ఇందుమతి, హర్ష, ఇద్దరికి పెళ్ళయిన పిల్లలు లేకపోవడంతో అనాథ ఆశ్రమంలోని పిల్లలను చూసుకుంటారు. అందులో పవిత్ర అనే అమ్మాయిని దత్తత తీసుకుందాము అని, పవిత్రను వారి ఇంటికి తీసుకొనివచ్చారు. ఇంట్లో ఉల్లిపాయలు నిండుకున్నాయని గుర్తుకు వచ్చింది. అప్పుడు సమయం నాలుగు, ఇప్పుడైతే సంత లో ఎక్కువ మంది ఉండరు అని తన ముద్దుల పట్టి అయిన పవిత్రను తీసుకొని వెళదామని బెడ్‌రూంలోకి వెళ్ళి చూసింది. పవిత్ర నిద్రలో ఉంది. ఇందు పవిత్రను లేపలేదు. ఇలా వెళ్ళి అలా వస్తాను, పవిత్రను ఎందుకు లేపాలి? అనుకొని, సంతకు వెళ్ళింది. ఇందు సంచి తీసుకొని ఇంటికి తాళం వేసింది.



హర్ష వస్తే తాళం తీసుకోడానికి వీలుగా తాళం చెవిని గులాబీ పూలకుండీ కింద రహస్యంగా పెట్టింది. పక్క ఇంటి వారికి పవిత్రను చూసుకొమ్మని చెప్పి సంతకు వెళ్లింది. మొత్తానికి ఉల్లి  గడ్డలు తీసుకొని ఇంటికి బయలు దేరింది, ఇల్లు చేరింది, తాళం తీయలేదు, అంటే హర్ష ఇంకా ఇంటికి రాలేదు అంటూ తాళం తీసుకుంటూ డౌట్‌గా పరిశీలించింది, కానీ తాళం తాను పెట్టిన స్థలంలో కాకుండా కుండీ బయట కనిపించింది. పవిత్ర ఇంకా లేవలేదు అనుకుంటూ "పవిత్ర" అంటూ బెడ్ రూంకు వెళ్లింది.

అక్కడి దృశ్యం చూసి షాక్ అయ్యింది. బీరువా తలుపులు తెరుచుకొని ఉన్నాయి.



అందులో బట్టలు చిందరవందరగా నేలపైన ఉన్నాయి. ఎవరో ఇంట్లో దూరిన పవిత్ర లేవలేదని కోపంలో పవిత్రను కొట్టబోయింది. కాని పవిత్ర ఉలుకూ, పలుకూ లేదు. ఇందుమతి గుండెలు బాదుకుంది, ఎవరైనా కాపాడుతారేమోనని వీధుల్లోకి పరుగులు తీస్తోంది. ఎవరో పోలీసులకు సమాచారం ఇచ్చారు. "ఏమైందమ్మా"! అంటూ పోలీసులు అడిగారు. ఇందు బెడ్‌రూమ్ మంచంపై మరణించి ఉన్న పవిత్రను చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఇందు తీరని దుఃఖంలో మునిగిపోయింది. పవిత్ర దగ్గరకు వెళ్లాలని ప్రయత్నం చేసింది. శవాన్ని తాకద్దమ్మా అంటూ పోలీసులు అడ్డుకుంటున్నాడు. ఇంతలో అక్కడికి వచ్చిన హర్ష ఇంటి వాతావరణం చూసి ఇందు ఎదపై వాలి ఏడుస్తున్నాడు. హర్ష మీరు ఏడుస్తుంటే పనులు ఆగవు ఎవరి పైన అన్న  అనుమానం ఉంటే ఫిర్యాదు రాసివ్వు. హర్ష బాగా ఆలోచించి "రవి" నాతో పని చేసే ఆ అబ్బాయి పైన ఉంది అని అన్నాడు. ఆ రోజు నాకు షాప్‌లో పని ఉండడం వల్ల నేను రవిని ఇంటికి వెళ్లి కొన్ని పేపర్స్ తీసుకొని రమ్మని చెప్పాను. కానీ, ఒకవేళ ఇంట్లో ఎవరు లేకుంటే తాళం పూల కుండీ కింద ఉంటుంది అని చెప్పాను. అప్పుడు ఇందు మన ఇంటి తాళం వేరే వాళ్లకి ఎందుకు చెప్పారు అంటూ ఏడవసాగింది. మీరు వెళ్లండి నేను తప్పకుండా హంతకుని పట్టుకుంటాను అంటూ పోలీసులు వెళ్లారు.



అరగంటలో రవిని స్టేషన్‌లోకి పిలిపించారు. మొన్న బైకు మీ వసంతనగర్‌లో హర్ష వాల్ల ఇంటికి వేళ్ళావు. కదా! అన్నాడు. "సర్... నేను దేవునిపై ప్రమానం చేసి చెబుతున్నాను. హర్ష శనివారం చిన్న సహాయం చేయమని చెప్పాడు. నేను వాళ్ళ ఇంటికి వెళ్ళి పేపర్స్ తీసే సమయంలో పవిత్ర లేసింది. తనకు ఇష్టమైన పెయింటింగ్ వేసుకుంటాను అని చెప్పింది. సరే తల్లి అంటూ నేను పేపర్స్ తీసుకొని బయలుదేరాను కానీ, అవి మిస్ అవడంతో హర్షను భయంతో కలువలేకపోయాను. అని అంటూ ఏడ్చాడు ఇలా కాదు అంటూ కాలనీ సి.సి కెమెరాలు ఉన్నాయి కదా.. ఒకసారి చూద్దాము సంత జరిగిన రోజున ఇందు ఉండే వీధి మలుపు తీవ్రంగా పరిశీలించసాగారు. ఇందు ఇచ్చిన సమయం ప్రకారం, కెమెరాను జూమ్ చేశారు.



అక్కడ చూసిన దృశ్యం చూసి పోలీసులు షాక్ అయ్యారు. వెంటనే ఇందు ఇంటికి వెళ్ళారు. ఇందు ఇంకా బాధపడటం చూసి నీవు కంగారు పడకు ఇందులో హంతకులు దొరికారు అని అన్నాడు పోలీసు. ఎవరు సార్ చెప్పండి ఆ రవి కాదా! సార్ అని అంటూ ఏడుస్తుంది ఆవును అంటూ సంకెళ్ళను తీసి ఇందు చేతికి వేశాడు.



హర్ష షాక్‌లో ఎందుకు నా భార్యని అరెస్ట్ చేస్తున్నారు. అని అంటే ఇందు సంతకు వెళ్లినట్టు వెళ్లి మళ్లీ వీధిలో ఎవరు లేని సమయంలో వచ్చి, పవిత్రను చంపి, మళ్లీ ఏమీ తెలియనట్లు తాళం వేసి ఉల్లిపాయలు కొనుకొని వచ్చి నాటకం అడింది. ఎందుకు చేశావ్ అని హర్ష అడగడంతో తనకుపిల్లలు నచ్చరని, తనకు హర్షతో మాత్రమే ఉండడం ఇష్టం అని అందుకే గర్భవతి అయినప్పుడు ఎవరికి తెలియకుండా అబార్షన్ చేయించుకున్నా, కాని హర్ష పవిత్రను ఇంటికి తీసుకురావడం నచ్చక పోవడంతో, పవిత్రను గొంతు పిసికి చంపాను అంటు నేరం ఒప్పుకుంది.

| | |
|---|---|
| ఇన్‌స్పెక్టర్ రాజు: | దీపికా ఆమె సురేష్ భార్య! |
| డిటెక్టివ్ రాములు: | వైభవ్ నీ ప్రియురాలి భర్తనే సురేష్! ఇప్పుడయినా నిజం చెప్పు? సురేష్‌ని నువ్వే చంపావు. |
| వైభవ్: | సురేష్‌కి నిజం తెలిసి నన్ను కలవాలి అన్నాడు! కలిసా, గొడవ జరిగింది. కానీ! నేను సురేష్‌ను చంపలేదు (ఎన్ని విధాలుగా అడిగినా అదే సమాధానం). |
| డిటెక్టివ్ రాములు: | దీపికను పిలిపించండి! (దీపిక రావడం!) |
| సురేష్ భార్య(దీపిక): | నా భర్తను చంపినవారు తెలిసారా? |
| డిటెక్టివ్ రాములు: | హా ! |
| సురేష్ భార్య(దీపిక): | ఎవరు? |
| డిటెక్టివ్ రాములు: | దీపికా! యువర్ అండర్ అరెస్ట్ |

School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 98495 47239
Instagram: sew_tswrdc